


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




16లో

## వామ్మో మళ్లీ పులి

ములుగు పరిసర గ్రామాల్లో సంచరిస్తున్న పెద్దపులి


అలసత్వం వహిస్తున్న

## కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16లో

# పేలిన తూటా



## చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి..

ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు.. విమానంలో రాయపూర్‌కు తరలింపు..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతిచెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.



2లో

హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త : హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.. పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే.. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియ జేశారు.

## రైల్వే బైపాస్ లైన్‌లకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి..!!

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..

కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో బస్ స్టాండ్ నిర్మాణం

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు, భూపాలపల్లి జిల్లాకు రైల్వే స్టేషన్, కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు

2లో



# ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి..**

**ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు.. విమానంలో రాయపూర్‌కు తరలింపు..**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు ఛత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతిచెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరోవక్క సత్తర్ వంతెన ప్రాంతంలో 800మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన మందుపాతరలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ఎల్ఈడి మందు పాతర పేలడంతో సెర్చ్ ఆపరేషన్‌లో ఉన్న భద్రత బలగాల ఇన్‌స్పెక్టర్ దివాన్‌సింగ్ గుర్జార్, కానిస్టేబుల్ ఆలం మునేష్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని హుటాహుటిన విమానంలో రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని, సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో పచ్చటి చెట్ల ఆకులపై రక్తపు మరకలు మరోసారి ఎర్రవనంగా మార్చాయి. ఇప్పటికే కొంతకాలంగా కాల్పుల మోతలతో అట్టుడుకిపోయిన దండకారణ్యం రెండు మాసాలుగా పడుతున్న వర్షాలతో అభయారణ్యం ఒక్కసారిగా పచ్చటి చీర పర్చినట్లుగా మారిపోయింది. దండకారణ్యంలో పగలు, రేయి బేధంలేకుండా భద్రత బలగాలు ఇంక చెట్టు, పుట్ట శోదిస్తునే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్‌లో జరిగిన ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే తిరిగి కేంద్ర కమిటీ మావోయిస్టు నేత హన్మకొండ జిల్లా కాజిపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఆర్ఎస్‌యూలో చేరి కొంత కాలానికి అరెస్టు అయి జైలు నుంచి విడుదలపై మవోయిస్టు పార్టీలోకి వెళ్లారు. అనంతరం ఈ రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించినట్టు సమాచారం. ఈయనతో పాటు పదిమంది మావోయిస్టులను కోల్పోవడం ఆపార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ నెల 21నుండి మావోయిస్టు పార్టీ స్థాపన వార్షికోత్సవాలు జరుపుకోవడానికి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇప్పటికే సన్నద్దమవుతున్న తరుణంలో పిఎల్జిఎ బలగాలకు భారీ నష్టం చవిచూడవల్సి వచ్చింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.

# టీజీపీఎస్‌సీ ని ప్రక్షాళన చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ని ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం కేయూ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి మొదట వరకు ర్యాలీగా ప్రభుత్వ దిష్టిబొమ్మతో వచ్చి మొదటి గేటు ముందు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో జాబు క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. గ్రూప్‌వన్ పరీక్షల అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలకు నిలయంగా ఉన్న టీజీ పీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూపు వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. గతంలో టీజీపీఎస్సీ చేసిన తప్పిదాల వల్ల రెండుసార్లు గ్రూపు వన్ పరీక్షలు ఫిలిమ్స్ రద్దయిందని, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూపు1 మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్ల దగ్గర్నుంచి మూల్యాంకనం వరకు వరుస వివాదాలకు టీజీపీఎస్సీ కేంద్ర బిందువు అయిందన్నారు. నిరుద్యోగ యువత లక్షలాది రూపాయలు కోచింగ్ సెంటర్లలో వెచ్చించి శిక్షణ పొంది పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఈ క్రమంలో పారదర్శకంగా నియామకాలు చేపట్టాల్సిన టిజిపిఎస్సి వివాదాలు సూచించే విధంగా వ్యవహరిస్తు నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ వరుస తప్పిదాలతో లక్షలాదిమంది నిరుద్యోగ యువతను మోసం చేస్తుందన్నారు. పరీక్ష నిర్వహించినప్పటి నుంచి అనేక అనుమానాలకు తావిచ్చిన టీజీపీఎస్సీపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదన్నారు. పరీక్ష పత్రాలను నిపుణులైన ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించాలన్నారు. తెలుగుమీడియం పేపర్లను తెలుగుమీడియం వారితోనే చేయించాలని ఇంగ్లీష్ మీడియం పేపర్లను ఇంగ్లీష్ మీడియం కు సంబంధించిన నిపుణులతో మూల్యాంకనం చేయించాలన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి గ్రూపు1 పరీక్షల అవతవలపై ప్రభుత్వ విచారణ చేపట్టి దీనికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బొచ్చు కళ్యాణ్, బిరెడ్డి జస్వంత్, చెన్నూరి సాయికుమార్, పవన్ కుమార్, మల్లేష్, రాహుల్, రణదీప్, రాజ్‌కుమార్, సందీప్, వినయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
భీమారం అరుణోదయ డిగ్రీ కళాశాల, కేజీబీవీలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే ఆత్మహత్యలలో ఎక్కువగా యువతి యువకులే ఉంటున్నారు. చావడమే కారణం కాకుండా బ్రతికి సాధించడం అనేది గొప్ప అన్నారు. యువత ఆత్మహత్య ఆలోచన వచ్చినప్పుడు మీ స్నేహితులకు గాని, టీచర్స్‌గాని చెప్పుకొని మీయొక్క సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. యువత ఎక్కువగా చదువుపై శ్రద్ధపెడితే ఎలాంటి ఆత్మహత్య ఆలోచనలు రావని సూచించారు. ప్రతీసమస్యకి పరిష్కారం ఉంటుందన్నారు. ఆత్మహత్య ఆలోచనలను నివారించడం సామాన్య ప్రజానీకంలో ఆత్మహత్యపట్ల అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యం అన్నారు. ఎవరికైనా మానసిక సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు, కోపం, చిరాకు, మత్తు పదార్థాలకు బానిసలై ఉన్నవారు 14416 టెలి మానస్ కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. పల్లె దవఖాన డాక్టర్ మానన విద్యార్థులను ఉద్దేశించి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే ఎలాంటి ఆత్మహత్య ఆలోచనలు రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు సార్, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రైల్వే బైపాస్ లైన్‌లకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి..!!

**తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..**

**కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో బస్ స్టాండ్ నిర్మాణం**

**కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు భూపాలపల్లి జిల్లాకు రైల్వే స్టేషన్, కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు : వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.. పర్యవేక్షి ంచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధం చిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే.. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియ జేశారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్, రైల్వే లైన్‌ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్, టీజీజెంక నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడుతుందన్నారు. రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తుందని, ప్రయాణికుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు. అదేవిధంగా కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రయాణం, వాణిజ్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి, వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు మరియు నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడంలో తహసిల్దార్‌ల సందేహాలను నివృత్తి పరుస్తూ యాక్షన్‌ప్లాన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామ, జాతీయ కుటుంబలబ్ధి పథకం, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్నలతో కలిసి తహసీల్దార్‌లతో సమీక్షించారు. భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడంలో తహసీల్దార్‌ల సందేహాలను నివృత్తి పరుస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. సర్వేయర్లు, గ్రామపంచాయతీ అధికారుల సేవలను వినియోగించుకొని సత్వరమే పరిష్కరించాలన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్ల ను క్షేత్ర స్థాయి పర్యవేక్షణకు తీసుకెళ్లాలని, కార్యాలయాలలో దరఖాస్తు లపరిశీలనలకు ఉపయోగించాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులతో పనులు తీసుకోవాల న్నారు .సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాతీయ కుటుంబ లబ్ధిదారుల పథకం అమలుకు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా విస్తృతంగా తనిఖీలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. రికార్డ్ లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. యూరియా స్టాకు, గోడౌన్ లో నిల్వ, విక్రయించిన వివరాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేశారా లేదా అన్నది సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, కలక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, తహసీల్దార్‌లు, రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లకు చివరి అవకాశం

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ ఆన్‌లైన్ అడ్మిషన్‌లకు గడువు పొడిగించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కె.జితేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 31తో గడువు ముగిసినా ఇంకా నమోదు చేసుకోని విద్యార్థులకోసం ఈనెల 11, 12వ తేదీల్లో చివరి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రైవేట్ కళాశాలల్లో ఆలస్యరుసుముతో అడ్మిషన్లు పొందవచ్చునని, ఇకపై గడువు పొడిగింపు ఉండదని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయంను కోడూరు శివకుమార్ గౌడ్



అందచేశారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గడ్డల శోభ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వైద్యఖర్చులకు గాను రూ.5వేలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ మాలాంటి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటాడని కుటుంబ సభ్యులు శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. అతనితోపాటు మల్గ అనిల్, చల్ల మంజరేకర్, మైల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# రైతులు అందోళన చెద్దొద్దు : తహాశీల్దార్ నరేష్

*నెల్లికుదురు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

రైతుల పంటలకు సరిపడేంత యూరియా అందుబాటులోకి వచ్చిందని, యూరియా దొరకదేమో అనే వదంతులు మానుకుని రైతులు పట్టా పాసుబుక్కుల వారిగా యూరియాను తీసుకపోవచ్చునని. యూరియా విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్దానిక తహాశీల్దార్ చందా నరేష్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అందచేస్తున్న యూరియా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....పట్టా పాసు పుస్తకాల రొజువారి జాబితాల అదారంగా యూరియా పంపిణీ చేస్తుండటంతో రైతులకు ఏలాంటి క్యూలైన్లు లేకుండా వెంటవెంటనే తీసుకెళ్తుండటంతో రైతులు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మరియన్న, ఏఈఓ ప్రవీణ్, నెల్లికుదురు పిఏసిఎస్ సిబ్బంది పూర్ణచందర్, రైతులు పులి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# దళారులకు అడ్డగా మారిన బ్యాంకులు

*కేసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవా*

క్తసముద్రం లో ఉన్న బ్యాంకులు దళారులకు అడ్డగా మారాయని సిపిఐ నాయకుడు మంద భాస్కర్ ఆరోపించారు. కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు పంట పండించేందుకు డబ్బులు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని ఆసరాగా చేసుకొని దళారులు మాయమాటలు చెపుతూ బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై రైతులను మోసం చేస్తూ వాళ్ళ దగ్గర కమిషన్ పేరుతో వేల రూపాయలు కాజేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దళారుల ఆగడాలను అరికట్టాలని, సంబంధిత బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

ఇటీవల మృతి చెందిన తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూలరాజిరెడ్డి కుటుంబాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించారు. అనంతరం గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాజుకు కొద్దిరోజుల క్రితం ఆక్సిడెంట్ జరగగా పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు జిల్లా నాయకులు, మండల నాయకులు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మహాత్మాచారి , దత్రపు నరేష్, సందేల రాము, సద్ది నర్సిరెడ్డి, కోక్కలకొండ బాబు, ప్రకాష్, భాస్కర్‌రెడ్డి, తమ్మడపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మేకలరాజు, స్థానిక రాజు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.






# చెట్టుపై పడిన పిడుగు



*నరసింహుల పేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

నరసింహుల పేట మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు ఎర్రకుంట తండాలో గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో పాటు ఒక్కసారిగా ఉరుము మెరుపులతో తండలో ఒక్కసారిగా వేపచెట్టు మీద పిడుగు పడడంతో తండ ప్రజలు ఒక్కసారి భయభ్రాంతులకు గురయ్యారు.

# యూరియా కొరతకు కారణం ఎవరు

*కేసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవా*

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరతకు కారణం ఎవరని సామాజిక ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ప్రశ్నించారు. పేద వాళ్లను , రైతులను మోసం చేయడం, విమర్శించడం , వారి బలహీ



నతలను ఆసరాగా చేసుకొని ధనార్జుమే ధ్యేయంగా పెట్టుకుని గద్దెనెక్కి పరిపాలించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. యూరియా కొరతకు పేద రైతుల సమస్యలు పరిష్కరించకుండా అధికార పార్టీ యూరియా కొరతకు "ఢిల్లీ "కారణం..మరొక పార్టీ "గల్లీ ఖీ కారణం ఇలా ఒకరిపై ఒకరు విమర్శిస్తూ కాలం గడపడం అలవాటుగా మారిందని ప్రశ్నిస్తే నిరక్ష్య సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. యూరియా కోసం వచ్చే రైతులకు కనీసం త్రాగడానికి "మంచినీళ్లు , నీడ కోసం "టెంట్లు" వేయకుండా పోలీ సులను కాపలాగా పెడుతున్నారని ఇప్పటికైనా వాదోపవాదాలు ఆపి ప్రజా రైతు సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం

*కొత్తగూడ సెప్టెంబర్ 11 ప్రభాత వార్త*

అటవీ అమర వీరుల త్యాగాలు వృధా కానివం అని ఎఫ్ ఆర్ ఓ వాజ్ హత్ అన్నారు. అటవీ శాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్ ఆర్ ఓ ఆధ్వర్యంలో కొత్తగూడలో ర్యాలీ నిర్వహించారు. సహజ సంపదలను కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన అనేక మంది అటవీ అధికారులు, వన్యప్రాణి సంరక్షకులను ఈ సందర్భంగా సంస్మరించుకొని నివాళులర్పించారు. ఈ దినోత్సవం ద్వారా అటవీ సంరక్షణ యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో అడవుల పాత్ర గురించి ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చైతన్య , సెక్షన్ ఆఫీసర్లు శివకుమార్, రాజేష్ , పద్మారావు, బీట్ అధికారులు రాకేష్, బిక్కు నాయక్ , రమేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## ఆరోగ్య కేంద్రాల నిర్మాణంలో జాప్యం చేసే
# కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలో జాప్యం చేసే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సిబ్బంది సమయ పాలన, ఖాళీ పోస్టులు భర్తీ తదితర అంశాలపై పంచాయతి రాజ్, టిజిఎంఐడిసి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఆసుపత్రిలో గోడలపై గుట్కా, ఉమ్మి వేస్తున్నారని, దాని వల్ల



అపరిశుభ్రంగా ఉంటుందని, వైద్య సేవలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నిర్మాణంలో వచ్చే వ్యర్థాలు ఎప్పటి కప్పుడు తొలగించాలని సూచించారు. ప్రధాన ఆసుపత్రిలో విద్యుత్తు టు ఫేస్ నుండి త్రి ఫేస్ కు మార్చాల్సి ఉందని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రి భవనాలు నిర్మాణంలో జాప్యం జరిగే కాంట్రాక్టర్లు కు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు. మహదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ కేర్ కేంద్రం నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, ఇప్పటికే 2 నోటీసులు జారీ చేశామని పనులు ప్రారంభించకపోతే మళ్ళీ నోటీసు జారీ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత సంవత్సరం పూర్తి కావాల్సి ఉందని ఇప్పటికే సంవత్సరం దాటి పోయిందని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చాలా ప్రాధాన్యత పనులని జాప్యం చేయొద్దని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, టిజిఎంఐడిసి ఈఈ కె.ఎస్కె ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, అదనపు వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన జిల్లా ఉద్యోగులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యోగులు సెలెక్ట్ అయినట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు గురువారం తెలిపారు.ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించే క్రీడా పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఉద్యోగులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు తెలిపారు. ఖోఖో క్రీడలో సిహెచ్ ఆనంద్, ఫిజికల్ డైరెక్టర్ టేకుమట్ల, కబడ్డీ క్రీడకు గాను సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్ జెడ్పిహెచ్ఎస్ తాడిచర్ల, వాలీబాల్ క్రీడకు గాను కే.జ్యోతి ఫిజికల్ డైరెక్టర్, జెడ్పిహెచ్ఎస్, మహాముత్తారం, కే మమత ఫిజికల్ డైరెక్టర్, జెడ్పిహెచ్ఎస్, పెద్దాపూర్, పాపికొండలు జి.విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్, జి.పూర్ణిమ, ఫిజికల్ డైరెక్టర్, జడ్.పి.హెచ్.ఎస్, మహాదేవపూర్ గర్ల్స్, కే.మమత ఫిజికల్ డైరెక్టర్ జెడ్పిహెచ్ఎస్ పెద్దాపూర్, అథ్లెటిక్స్ క్రీడకి గాను సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్, హెచ్ రమేష్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అజామ్ నగర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, చెస్ క్రీడకి గాను బి.కొమలత, ఎస్జీటి, ఎంపిపిఎస్ కేశవాపూర్, స్పందన, ఎస్జీటి, ఎంపీపీఎస్ ఎల్కేశ్వరం. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఉద్యోగులకు క్రీడా శాఖ తరుపున అభినందనలు, జాతీయ స్థాయి లో జిల్లాకి క్రీడలలో మంచి పేరు తేవాలి అని ఆకాక్షించారు.

## జర్నలిస్టుల నివేశన స్థలాల సాధనే ధ్యేయం

**-ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్**

**-మల్హర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక**

**-నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా బుర్ర సుధాకర్ గౌడ్**

మల్హర్‌రావు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మల్హార్ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బుర్ర సుధాకర్ గౌడ్ (వార్త), ఉపాధ్యక్షులుగా రాగం కుమార్ (స్టార్9), ప్రధాన కార్యదర్శిగా ముడితనపెల్లి ప్రభాకర్ (సూర్య), కోశాధికారిగా జల్లారపు ప్రసాద్ (ప్రజాపక్షం), గౌరవ అధ్యక్షులుగా వీరమనేని సంపత్ రావు (మహాన్యూస్), జాయింట్ సెక్రటరీగా మాదుగుల నాగరాజు (ప్రజాజ్యోతి), కార్యవర్గ సభ్యులుగా చొప్పరి రాజయ్య, లింగన్నపేట శ్రీనాథ్, చింతం భాస్కర్, రావుల ఆంజనేయులు, గడ్డం ప్రదీప్‌లు ఎన్నికయ్యారు.



## నూతన బస్టాండ్ కొరకు స్థలం పరిశీలన

**-సర్వే నెంబర్ 129 బై 1 గల భూమిలో నిర్మాణం**

**-అభ్యంతరం తెలిపిన అటవీ శాఖ అధికారులు..**

కాళేశ్వరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మే నెలలో నిర్వహించిన సరస్వతి పుష్కరాల సమయంలో అభివృద్ధి పనులు సమీక్షించేందుకు కాళేశ్వరం విచ్చేసిన తెలంగాణ ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు స్థానిక నాయకులు ప్రజలు, నూతన బస్టాండ్ నిర్మించాలని ఆయనకు విన్నవించారు. అందులో భాగంగానే నూతన బస్టాండుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల తహసిల్దార్ రామారావు ఆర్టీసీ అధికారులతో కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాలలో తాత్కాలిక బస్టాండ్‌కు వినియోగించిన సర్వే నెంబర్ 129/1 నాలుగు ఎకరాల 36 గుంటల ప్రభుత్వ భూమిని ఆర్టీసీ అధికారులకు, తాసిల్దార్ చూపించారు. కాగా ఫారెస్ట్ అధికారులు కలగజేసుకొని నూతన బస్టాండు నిర్మించే స్థలంలో కొంతమందికి రిజర్వ్ ఫారెస్ట్ పట్టాలు కలిగి ఉన్నారని, అటవీ శాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్టీసీ అధికారులు సమీక్ష నిర్వహించిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకోవాలని వారు రెవెన్యూ ఆర్టీసీ అధికారులకు సూచించారు. నూతన బస్టాండు నిర్మిస్తే పుష్కరాలు, మహాశివరాత్రి సమయాలలో భక్తుల రద్దీతో కాళేశ్వరం వీధులన్నీ వాహనాలతో జామ్ అయి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు చాలానే ఉన్నాయి. బస్టాండ్ నిర్మాణంతో గ్రామం ప్రగతి పథంలో దూసుకెళ్తుందని, ట్రాఫిక్ సమస్యలు ఉండవని రవాణా సులువుగా ఉంటుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్థల పరిశీలన కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగ్, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి, నాయబ్ తాసిల్దార్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు షేక్ జానీ, మాచర్ల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

**-మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య**

**-అన్నారంలో రేషన్ కార్డుల పంపిణీ**



కాళేశ్వరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 85 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ రమాదేవి-శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ హయాంలో 10సంవత్సరాల పాటు అధికారంలో ఉండి పేదలను పట్టించుకున్న నాయకుడే లేడని, ప్రజాప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం మొదలుకొని ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, అభయహస్తం, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. రేషన్ కార్డు బడుగు బలహీన వర్గాలకు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని అన్నారు. శేఖర్ రెడ్డి, మల్లేష్, రత్న మొండ య్య, తిరుపతి, నారాయణ, కిరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 15న మండల స్థాయి క్రీడలు ప్రారంభం

కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

కాటారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కస్తూర్బా, మోడల్ పాఠశాలలో అన్ని రకాల ప్రభుత్వ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈనెల 15న బాలికలకు, 16న బాలురకు అండర్-14 ఇయర్స్ 17 ఇయర్స్ విభాగంలో కోకో, కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించబడుతుందని గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ హరిగోప్పుల రాజేందర్ తెలిపారు. అండర్-14 ఇయర్స్ విభాగంలో 1-1-2012 లోపు ఉండాలని, అండర్-17 ఇయర్స్ 1-1-2009 తర్వాత జన్మించి ఉండాలని, కావున ఈ తేదీ పోటీలలో పాల్గొని క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్‌తో ఉదయం తొమ్మిది గంటలకు టిజిటిడబ్ల్యూయు ఆర్‌జెసి బాయ్స్ కాటారం పాఠశాల క్రీడా మైదానంలో ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానంతో పాటు జోనల్ లెవెల్‌కి సెలక్షన్ చేయబడుతుందని మండల విద్యాధికారి శ్రీదేవి తెలియజేశారు. వివరాల కోసం కాటారం ఎస్‌జిఎఫ్ఐ జోన్ కన్వీనర్ గుర్రం గ విజయలక్ష్మి, కాటారం మండల కన్వీనర్ ఏ.రాధ, కో-కన్వీనర్ మంతెన శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, రమేష్, మజీనా, వెంకటేష్, గౌతమి, వీరన్న, శ్రీధర్, కార్తీక్, రాజేశ్వరిలను సంప్రదించాల్సిందిగా కోరారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-మండల అధ్యక్షుడు రమేష్**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని జోజిపేట, నారాయణతండా, కాల్‌నాయక్ తండాలో బుధవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు.

**-జోజిపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దిలీప్...**

కాగా జోజిపేట, నారాయణతండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా దాసరి దిలీప్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా నాగోతు ఆరోగ్యస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా లావుడ్య చందు, ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్, లావుడ్య హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా బానోతు రవి, కార్యదర్శిగా అలువాల రాజు, సహాయ కార్యదర్శిగా బానోతు శివ, కోశాధికారిగా గుగులోలు రమేష్, యూత్ ప్రెసిడెంట్‌గా నాగోతు హరీష్, ఉపాధ్యక్షులుగా బానోతు గణేష్‌లు ఎన్నికయ్యారు.

**-కాల్‌నాయక్‌తండా గ్రామ అధ్యక్షుడిగా గోవిందు....**

కాల్‌నాయక్‌తండా గ్రామ అధ్యక్షుడిగి ఆంగోతు గోవిందు ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా లావుడ్యస్వామి, ఉపాధ్యక్షుడిగా లావుడ్య భద్రు, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శ్రీను, కార్యదర్శిగా బానోతు వీరు, కోశాధికారిగా లావుడ్య నర్సింహా, యూత్ అధ్యక్షుడిగా బాదావత్ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోతు తరుణ్, ఉపాధ్యక్షులుగా భూక్య రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా లావుడ్య గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తన బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఎఎస్‌ని కలిశారు. కళాశాలలో జరిగిన రోబోటిక్స్ సైన్స్ వర్క్ షాప్ పై రిపోర్ట్ ను అందజేస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు మరింత అవకాశాలు కల్పిస్తామని, దానికి వారి నుంచి సహకారాన్ని కోరుకుంటూ కళాశాల యొక్క విశేషాలను పంచుకుంటూ కళాశాలలో పూర్తిస్థాయిలో 100 శాతం అడ్మిషన్లు జరిగాయని బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో ఉన్నారని కావున తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ సౌకర్యం, పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాలని, క్రీడా పరికరాలు లాంటి సౌకర్యాలను అందించవలసిందిగా కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ పిల్లల్ని ఆశీర్వదిస్తూ ఇలాంటి వర్క్ షాప్ లు మరిన్ని నిర్వహించాలని విద్యార్థులకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా సహకారం ఉంటుందని తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్ బి. సత్యనారాయణ, డాక్టర్ కందాల సత్యనారాయణ, రుద్రాణి, డాక్టర్ వి. పూర్ణచందర్ పాల్గొన్నారు.

## కీడు వచ్చిందని గ్రామస్తుల వంటలు

దుగ్గొండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మా ఊరికి కీడు వచ్చింది అందుకే ఇంట్లో ఆరోగ్యాలు బాగా ఉండటం లేదు జ్వరాలు వస్తున్నాయంటూ రోగాల కుప్పలమై మంచానికే పరిమిత మవుతున్నాం. కీడు పోతుందంటూ మండలంలోని పలు గ్రామాల్లో కీడు వంటలకు వెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని చాలా గ్రామాల్లో కీడు వంటల పేరుతో తమ ఇండ్లకు తాళాలు వేసి గ్రామాల పొలిమేరల వైపు వెళ్లి చెట్ల క్రింద వంటలు వండుకొని కీడు వంటల పేరుతో వన భోజనం భుజించి అనంతరం తమ ఇండ్లకు చేరుకుంటారు. ఈ వంటలు ఏమిటని అడిగితే మా ఊర్లో వారానికి ఇద్దరు చనిపోతున్నారు. కొంత మంది తీవ్ర జ్వరంతో బాధపడుతూ మంచానికే పరిమితమై పోతున్నారు. కొంత మంది టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరికొంత మందికి రక్తకణాలు తగ్గి ఆ ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నారు. దీనికి కారణం మా ఊరిలోకి కీడును నివారించాలంటే కీడు వంటల పేరుతో బయటి వంటలకు వెళితేనే తక్కువ అవుతుందని ఎవరో చెప్పారని తెలియజేస్తూ మండలంలోని పలు గ్రామాలలో వేకువ జామునే ఊరి బయటికి చెట్ల క్రింద, రహదారుల పక్కన వంటల పేరుతో గ్రామస్తులు బారులు తీరారు. అనంతరం ఊరి పొలిమేరలో వంటలు వండుకొని అక్కడే భుజించి గ్రామంలోకి, తమ ఇండ్లలోకి వెళ్లారు.

**-మూఢనమ్మకాలు నమ్మవద్దు: జన విజ్ఞాన వేదిక....**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు తరుచు వైద్యులను సంప్రదించి తగు చికిత్స చేయించుకోవాలని జన విజ్ఞాన వేదిక నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాకెట్లను అంతరిక్షంలోకి పంపుతున్న తరుణంలో ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని మండలంలోని పలు గ్రామాల ప్రజలకు జన విజ్ఞాన వేదిక సభ్యులు సూచించారు.

## ఆకేరు బ్రిడ్జి వద్ద ఇసుక త్రవ్వకాలు

**-బ్రిడ్జికి ప్రమాదం పొంచిఉందంటున్న స్థానికులు**

చిన్నగూడూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆకేరువాగులో బ్రిడ్జి వద్ద ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయని తద్వారా బ్రిడ్జికి ప్రమాదం పొంచిఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వచ్చిన వరదల కారణంగా బ్రిడ్జి కొంతమేర దెబ్బతిందని ఇలాగే ఇసుక త్రవ్వకాలు చేపడితే బ్రిడ్జి ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారు. బ్రిడ్జిపై ప్రయాణం చేసే వారు భయాందోళనతో వెళ్లాల్సి వస్తుందని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి

**-ఐడి క్రియేట్ చేసిన వారిపై కేసు నమోదు చేసిన**

**-టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్11, ప్రభాతవార్త:




మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన వారిపై కలెక్టర్ పరిపాలన అధికారి కె.వి పవన్‌కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 10సెప్టెంబర్2025న గుర్తుతెలియని వ్యక్తులు 84926334919 నెంబర్‌తో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐడిఓసిలోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్‌లు పంపించారని తెలిపారు. ఈ చర్య వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఈ మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి పవన్‌కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ మహేందర్ తెలిపారు.

## అటవీ అమరుల సేవలు మరువలేనివి

**-పెగడపల్లి రేంజ్ అటవీ అధికారి వెంకటేశ్వర్ రావు**

**-కాటారంలో ఘనంగా అటవీ అమరుల సంస్మరణ దినోత్సవం**

కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అటవీ అమరుల సేవలు మరువలేనివని పెగడపల్లి రేంజ్ అటవీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. గురువారం జాతీయ అటవీ అమరవారుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాటారం రేంజ్ కాంప్లెక్స్‌లో కాటారం, పెగడపల్లి రేంజ్ అటవీ సిబ్బంది సంయుక్తంగా 2నిమిషాల మౌనం పాటించారు. ఈసందర్భంగా కాటారం గ్రామ పంచాయతీ నుండి చింతకాని క్రాస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అటవీ అమరుల సేవలను స్మరించుకొని గుర్తు చేసుకున్నారు. కాటారం, యామన్‌పల్లి, బోర్లగూడెం డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, జె.శ్రీనివాస్, ఎండి లియాక్ హుస్సేన్, దామెరకుంట, యత్నారం, రెడ్డిపల్లి, కనుకునూర్ సింగంపల్లి సెక్షన్ అధికారులు పొడేటి చంద్రశేఖర్, లక్ష్మణ్ రావు, హుస్సేన్ ఖాన్, ఫియాజ్, సంతోష్‌లతో పాటు బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థిని విద్యార్థులను ఆంగ్లంలో నిష్ణాతులను చేయాలి

మరిపెడ, సెప్టెంబర్11, ప్రభాతవార్త:




విద్యార్థిని విద్యార్థులను ఆంగ్లంలో నిష్ణాతులుగా తయారుచేయాలని మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. గురువారం మరిపెడ జరిగిన స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ గుణాత్మకమైన విద్యను అందజేయాలన్నారు. పాఠశాలలు సందర్శించిన సమయంలో పరిశీలించిన అంశాలపై మాట్లాడి నిర్మాణాత్మక పరీక్షల రివ్యూ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, లైబ్రరీ, లాంగ్వేజ్ ల్యాబ్ కాన్సిట్యూషన్, ఇంగ్లీష్‌క్లబ్, లెర్నింగ్ అవుట్‌కమ్స్ అంశాలపై సుపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు చిన్నగూడూరు ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయులు సతీష్‌రెడ్డి, వీరారం ఆంగ్ల ఉపాధ్యాయులు మర్రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. సీఆర్పి రమేష్, ఆయా మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

**-ఎస్సై ప్రవీణ్‌కుమార్**

చిన్నగూడూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:



మండలంలోని రైతులందరికి యూరియా బస్తాలు పంపిణీ చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ఉగ్గంపల్లి రైతువేదిక వద్ద యూరియా పంపిణీలో గందరగోళం నెలకొనడంతో ఎస్సై కలుగజేసుకొని రైతులు ఎవరు అధైర్యపడొద్దని అందరికి యూరియా అందిస్తామని భరోసా కల్పించారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని జయ్యారం, గుండంరాజుపల్లి గ్రామాలకు 444బస్తాలు వచ్చాయని, చిన్నగూడూరు, విస్సంపల్లి గ్రామాలకు 222బస్తాలు వచ్చాయని తెలిపారు. మండల ప్రభుత్వ అధికారులతో వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేశారు.

# జాతర పనులను జాయింటుగా సర్వేచేసి నివేదిక ఇవ్వాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నివేదిక,,జాగ్రత్తగా చూసి వారంలోగా పూర్తిచేయాలి, జిల్లాకలెక్టర్ దివాకర్ ,ఎస్పి శబరీష్ ఆదేశాలు**

మేడారం ప్రభాతవార్త

జాతరపనులను చేపట్టేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కలసికట్టుగా జాయింట్ సర్వే చేయాలని జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పి శబరీష్ లు అన్నారు. ఐటిడి క్యాంపుకార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్షను నిర్వహించారు. మొదటగా ఏ పనులు ఏమేరకు ఎక్కడ చేపడుతున్నారో తెలపాలని కోరారు. మొదటగా రోడ్ల నిర్మాణం, తాగునీరు పనులను ఆశాఖ అధికారులు ఆర్కిటిక్ మ్యాపుద్వార తెలిపారు. ఇప్పటికి ఇదిమూడొదఫాగ అని కలెక్టర్ ,ఎస్పీలు తెలిపారు. వచ్చేవారంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ నెల 13 న సి ఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున పనులవిషయమై ప్రశ్నించుతారని అన్నారు. గద్దెలకు దగ్గరగా ఉన్నటువంటి, పనులను చూపించవచ్చని సూచించారు. అందరు సమన్వయంతో




అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేస్తెనె పనూల వివరాలు వెల్లడి అవుతాయన్నారు. ఆ నివేదిక సమర్పించితె ఏపనులు ఎక్కడ చేపట్టెది తెలుస్తుందన్నారు మేడారం జాతర కు సంబంధించిన పనులు భక్తులు సంతృప్తిగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయుటకు, అన్ని శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని మేడారం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్లూ ఎస్, రెవిన్యూ, ఫారెస్ట్, పోలీస్, విద్యుత్, శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు, పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభించెట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన మహా మేడారం జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. మేడారం సంబంధ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు మేడారం లో క్షేత్ర స్థాయిలో ఉండాలని, పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారంలోనే ఉండి, పనులు చేపట్టాలని, ఈఈలు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్షేత్ర సందర్శన చేసి, పనుల పురోగతిని పర్యవేక్షి ంచాలన్నారు. మేడారం జాతరకు సుమారు కోటి యాభై లక్షల పైగా భక్తులు రానున్నట్లు అంచనా ఉన్నట్లు, వన దేవతల పండుగ, వనంలో పండుగ, చుట్టూతా వనం, ప్రక్కనే వన్య ప్రాణులు కాబట్టి, వనాన్ని, వనంలోని ప్రాణులను కాపాడుకొనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఈ ఓ వీరస్వామి , జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## గడ్డం భద్రయ్య దాతృత్వంమహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం అందజేత

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



ములుగు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడి గా పనిచేస్తున్న మైదం మహేష్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి 1000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## బతుకమ్మ బండ్ వద్ద రైలింగ్ ఏర్పాటు చేయండి

**ములుగు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి కి వినతిపత్రం**

**బిఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, జాటోత్ గణేష్**

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలోని బతుకమ్మ బండ్ చుట్టూ రైలింగ్ ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్ మరియు జిల్లా యూత్ నాయకులు జాటోతు గణేష్మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు బతుకమ్మ పండుగ జరుగుతున్న క్రమంలో బతుకమ్మ వద్ద ఉన్న మెట్లపై నీరు చేరుకోవడం వల్ల మహిళలు బతుకమ్మ వేసే క్రమంలో మళ్లీ పైకి ఎక్కే క్రమంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని దయచేసి వాటిని దృష్టిలో ఉంచుకొని మహిళా సోదరీమణులకు మరియు మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే రైలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని సంపత్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే బతుకమ్మ బండ్ వద్ద రైలింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## అక్రమ లేఅవుట్‌ల పై మున్సిపల్ కమిషనర్ ఫోకస్

**అక్రమ లేఔట్ ప్రమోటర్లపై చర్యలు తప్పవు**

**ములుగు మునిసిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి**

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో అక్రమ లేఔట్ లో పై మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఆయన కొనుగోలుదారులను హెచ్చరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూములుగు పురపాలక పరిధిలో అనధికారికంగా లే-అవుట్లు వేసి ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్న ఘటనలు పురపాలక సంస్థ దృష్టికి వచ్చాయని అన్నారు. ఈ విధమైన లే-అవుట్లు పూర్తిగా అక్రమమైనవని ఎవరు కూడా కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఇలాంటి అనధికారిక లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవన అనుమతులు, నీరు, డ్రైనేజీ, విద్యుత్ మరియు ఇతర మున్సిపల్ సేవలు ఇవ్వబడవు. ప్రజలు మోసపోవకుండా ఉండేందుకు, ఎవరైనా ప్లాటు కొనుగోలు చేయడానికి ముందు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో ఆ లే-అవుట్‌కు అప్రూవల్ ఉన్నదో లేదో ధృవీకరించుకోవాలి. అక్రమ లే-అవుట్లను ప్రమోట్ చేస్తున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ విషయమై ప్రజలు జాగ్రత్తగా ఉండి మున్సిపల్ సంఘం కు సహకరించవలసిందిగా కోరుతున్నాము.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం

**అటవీ అమరవీరులకు ఘన నివాళులు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 11:



అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏటూర్ నాగారం డివిజన్ అటవీ ఉద్యోగులు ఎఫ్డిఓ రమేష్ ఆధ్వర్యంలో గురువారం అమరవీరులకు మోనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుంచి ఏటూరునాగారం బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం 31 మంది అధికారులు ,ఉద్యోగులు అటవీశాఖ కార్యాలయంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ,తాడ్వాయి, వాజేడు ,వెంకటాపురం ,దూలాపురం అటవీ రేంజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం పరిది రైతులకు రెండో పంట నష్ట పరిహారం

**మంజూరు చేసిన మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదములు**

**కలెక్టర్ దివాకర్ టి ఎస్ ను ఆదేశించిన మంత్రి**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్**

మేడారం ప్రభాతవార్త 11



మేడారం జాతర రెండో పంట నష్ట పరిహారం మంజూర చేసినందుకుకాంగ్రేసుపార్టి జిల్లానాయకులు పులిగోపాల్ దన్యవాదాలుతెలిపారురైతులనిరసన, చేసిన విజ్ఞప్తికి ఆందోళన ను దృష్టిలొ పెట్టుకుని పంచాయతీ రాజ్ గ్రామినాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్ తెలిపారు. ఈరోజు ఊరట్టం గ్రామపంచాయతీ లో మాట్లాడుతూ చాలా సంవత్సరం ల నుండి ప్రతి జాతరకు మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లపూర్ రైతుల భూముల ను ప్రభుత్వం భక్తుల సౌకర్యాలు అయినా బస వాహనాల పార్కింగ్ కోసం ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా బలవంతంగా తీసుకునే వాళ్ళు రైతుల కు ఉన్న ఈ సమస్య ని ఇటీవలే మేడారం పర్యటన కు వచ్చిన మంత్రి సీతక్క గారి తో కొంతమంది రైతులు వివరించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి అని కోరడం తో వెంటనే రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి ములుగు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చిరు సుమారుగా 1000 మంది రైతులకు 1500 నుండి 2000 ఎకరాల భూమికి నష్టపరిహారం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంతం రైతులు అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

పినపాక,ప్రభాతవార్త,సెప్టెంబర్ 11.

మండల పరిధిలోని దుగినేపల్లి మాజీ ఎంపిటిసి ఎగ్గడి ఉమాదేవి అనారోగ్యంతో మణుగూరు లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఉమాదేవిను గురువారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ పాఠశాలల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**డీఈవో సిద్ధార్థ రెడ్డి, అప్పని జయదేవ్**

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :

జవహర్ నవోదయ పాఠశాలలో 9వ తరగతి మరియు 11వ తరగతులలో ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తుకు చివరి తేదీ 23 సెప్టెంబర్ 2025. జిల్లాలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులు నవోదయ పాఠశాలలలో తొమ్మిదవ తరగతి ప్రవేశం పొందడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 23వ తారీకు చివరి తేదీ అని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి మరియు జిల్లా పరిక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. కాబట్టి మీ అవకాశాన్ని వినియోగించుకునేలా, ఎక్కువమంది విద్యార్థులచే దరఖాస్తు చేసుకున్న తన ఉపాధ్యాయులు అనుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. వివరాలకు జవహర్ నవోదయ వెబ్సైటును సందర్శించగలరు.

# చత్తీష్ గడ్ అడవుల్లోమావోలు బాంబుపేల్చివేత

**తీవ్రంగా గాయపడిన బిఎస్ఎఫ్ జవాన్లు**

**ఈఘాతుకంలో భూపతిపురం జవాన్ కాల్లకు తీవ్రగాయాలు**

**శోకసముద్రంలో భూతిపురం గ్రామస్తులు**

**రోదిస్తున్న తల్లిదండ్రులు**



మేడారం ప్రభాతవార్త 11

చత్తీష్ గడ్ రాష్టంలోని అడవుల్లో జరిగిన బాంబుపేల్చివేతలో బి ఎస్ ఎఫ్ జవాన్లు తీవ్రంగా గాయపడిన దుర్ఘటన ములుగు జిల్లాలో కలకలం రేపింది. మూలుగుజిల్లాలోని తాడ్వాయి మండలం భూపతిపురం గ్రామానికి చెందిన అలేం మునేష్ చత్తీష్ గడ్ రాష్టంలో చాలాకాలంగా ఆరాష్టంలో బి ఎస్ ఎఫ్ పోలీస్ ఉద్యోగం చేస్తున్నాడు. అడవుల్లో మావొయిస్టులు మకాం వేసి ఉన్నారనే సమాచారంతోబెటాలియన్ గ్రూపు అంతా అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. తిరిగివస్తున్న క్రమంలో మావొయిస్టులు పోలీసుల రాకను గమనించి రోడ్డుపై మందుపాతర అమర్చినట్లుంది. పసిగట్టని పోలీసులు ముందుగానె మావోయిస్టులు మందుపాతరను పేల్చినట్లు తెల్సింది. ఈక్రమంలో ఆ సముహంలొని జవాన్లకు కాళ్లకు తీవ్రంగా గాయాలు తగిలాయని సమాచారం. ఇందులో ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం భూపతిపురం గ్రామానికి చెందిన అలెం మునేష్ రెండుకాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి అతన్ని సమీపంలోని దంతెవాడ ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. ఈవిషయం భూపతిపురంలో తెలవడంతో ఆ గ్రామం శోకసముద్రంలో ఉంది. కుటుంబసబ్యులు రోదిస్తున్నారు. తొందరగా గోలుకోవాలని కుటుంబ ఇలవేల్పు దేవతలకు వేడుకుంటున్నారు. తీవ్రం గాయపడిన సంఘటములుగుజిల్లా తాడ్వాయి మండలం భూపతిపురంలో విషాదం,, చోటుచేసుకుందిఅలెం మునేష్ దంతెవాడ ఆసుపత్రిలో చికిత్స, పొందుతున్నాడు కుటుంబసబ్యులు ఆందోళనచెందుతున్నారు. ఈబాంబుపేల్చివేత దుర్ఘటన దకరుణంగా జరిగినట్లు క్షేతగాత్రుడిని చూస్తె తెలుస్తుంది అతనివద్ద ఉన్నటువంటి ఎ కె తుపాకులు అడవిలో చెల్లాచెదురైపడి ఉన్నాయి. అంతేకాకుండా బాంబుపేలుడుకు ముఖంపై రాళ్లు, ఇనుపముక్కలు తగలడంతో రెండుకళ్లకు తీవ్రంగా గాయాలు తగిలి చూపుకోల్పోయె అవకాశం ఉన్నట్లు తెల్సింది. పేదకుటుంబంలో జన్మించిన మునేష్ పోలీసు ఉద్యోగమంటె ఇష్టపడేది. ఆగ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

ఏటూరునాగారం వార్త

## ఇంటింటికి వైద్య సేవలు

వెంకటాపురం,ప్రభాత వార్త



వ్తానాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖా ముందస్తు చర్యలు చేపట్టింది. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు గురువారం వెంకటాపురం మండలం లోని తిప్పాపురం, సీతారాం పురం ఆదివాసీ గ్రామాల్లో వైద్య బృందం పర్యటించినట్లు మాతా శిశు సంక్షేమ విద్యాధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. మలేరియా భారిన పడిన రోగులను గుర్తించి రక్త నమూనాలు సేకరించినట్టు ఆయన పేర్కొన్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమం కూడా నిర్వంచి నిలువ ఉన్న నీటిని పారబోయడం జరిగిందన్నారు. వానాకాలం సమయంలో దోమ కాటు కు గురికాకుండా ప్రజలు జాగ్రత పడాలని వారికీ తెలిపినట్టు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఏజెన్సీ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం గా ఉండాలని ప్రజలకు సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని ప్రజలకు సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మండల వైద్యాధికారి డా.శ్రీకాంత్**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండల కేంద్రంలో విష జ్వరాలు మరియు ఇతర సీజనల్ వ్యాధుల ప్రభావాన్ని తెలుసుకోవడానికి స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ నేతృత్వంలో వైద్య బృందం ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో నీరు కలుషితమై విరోచనాలు మరియు టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలలో దోమల లార్వా నిర్మూలన మందును పిచికారి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి నివారణకై ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలవలు లేకుండా వారానికి ఒకసారి నీటి పాత్రలను పూర్తిగా పారపోసి మరల నీరును నింపుకోవాలని, డ్రై డే పాటించాలని అన్నారు. తద్వారా ఇంట్లో పెరిగే డెంగ్యూ వ్యాధి కారక ఈడీస్ దోమను నివారించడం వల్ల డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా గొల్లవాడలో వైద్య శిబిరం నిర్వహించి 50 మందిని పరీక్షి ంచగా అందులో ఇద్దరు జ్వర పీడితులకు మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు ఆర్డీటీ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్ప, ఉప కేంద్ర హెల్త్ అసిస్టెంట్ అనురాధ, ఆశాలు పాల్గొన్నారు.

## కేయూ ఇంజనీరింగ్ మహిళా కాలేజీలో ఎన్‌సీసీ క్యాడేట్ల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి. క్యాడెట్ల ఎంపిక ప్రక్రియ కళాశాలలో నూతనంగా ప్రారంభమైన ఎన్.సి.సి. యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు ఏన్.సి.సి. 8వ గర్ల్స్ బటాలియాన్ సీనియర్ జె.సి.ఓ సుబేదార్ కే.రమణ రావు పర్యవేక్షణలో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100కు పైగా విద్యార్థినిలకు వివిధ టెస్ట్‌లు నిర్వహించారు. అందులో నుండి 35 మంది విద్యార్థినిలు ఎంపిక చేశారు. 15మంది విద్యార్థులు రిజర్వ్‌లో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భిక్షాలు మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా ఎన్.సి.సి.లో ఉండడంవల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, దేశంపట్ల భక్తి, మానసిక ఉల్లాసం మొదలైన లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. కళాశాల ఎన్.సి.సి యూనిట్ కేర్ టేకర్ వై.యశస్విని, కళాశాల అధ్యాపకులు, సూపరిండెంట్ వీరునాయక్, బానోత్ పాల్గొన్నారు.

## రోడ్డుపై దిగబడుతున్న లారీలు

**నాలుగు రోజుల్లో మూడు లారీలుఅధ్వానంగా**

**రామప్ప దారిపట్టించుకోని అధికారులు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి ఏటూరునాగారం నుంచి భూపాలపల్లి కి కర్ర లోడుతో వెల్తున్న లారీ దిగబడగా.. రెండు జేసీబీల సహాయంతో లారీని బయటకు తీశారు. గత నాలుగు రోజుల్లో మూడు లారీలు దిగబడ్డాయని గ్రామస్తులు తెలిపారు. చాలా వాహనాలు దిగబడుతుండటంతో జేసీబి, ట్రాక్టర్ల సహాయంతో బయటికి తీస్తున్నారు. ఈ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు గాయపడిన సంఘటనలు చాలా ఉన్నాయి. గత నెలలో మల్లంపల్లి వద్ద బ్రిడ్జి కూలడంతో ఇసుక లారీలను పాలంపేట మీదుగా దారి మళ్ళించడంతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు అద్వానంగా మారిందని, అందులో పాలంపేట గ్రామంలో చాలా చోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని, దీంతో దాదాపు 20 రోజుల నుంచి గ్రామంలో గుంటలుపడ్డ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, రోజుకో ప్రమాదం జరుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వారసత్వ కట్టడమైనా రామప్ప ఉన్న పాలంపేట లో ఈ అధ్వానంగా రోడ్లు ఉన్న పట్టించుకున్నా నాధుడే లేడనీ గ్రామస్తులు, వాహన దారులు, పర్యాటకులు పెదవి విరుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని కోరారు.



## మద్యం మత్తులో వాహనాలు నడిపిన 37 మందికి జరిమానా

**ముగ్గురికి మూడు రోజుల పాటు జైలు శిక్ష**

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బందితో 20రోజుల నుండి పసర మేడారం రహదారి, చౌరస్తాలో, మండల కేంద్రంలో క్రాస్ రోడ్ లో, చల్వాయి భుసాపూర్ వెళ్లే రహదారులలో తనిఖీలో భాగంగా వాహనాలు నడిపిన37 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని గుర్తించారు. గురువారం వీరిని ములుగు జె ఎఫ్ సి ఎం.మెజిస్ట్రేట్ జ్యోష్ణ , న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 37 మందికి 40000/వేల రూపాయల జరిమాన విధించారు. అనంతరం ముగ్గురికి, మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.కమలాకర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం ఎస్.ఐ.తెలిపారు.



## మాజీ సర్పంచ్ చెన్నద్యశదిన కార్యక్రమానికి హాజరైన బడే నాగజ్యోతి

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



గంగారం మండలంలోని మాడేగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీరబోయిన చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందినారు. బడే నాగజ్యోతి వారి స్వగృహానికి వెళ్లి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, గోగుల లక్ష్మయ్య, ఈసం నాగేశ్వరరావు, ఈసం సారయ్య, అజ్మీర రాము, బిక్షపతి, తాటి కృష్ణారావు, తాటి పాపయ్య, తాటి కన్నయ్య, గోగ్గుల నర్సింగరావు, యాప నాగన్న, యాప కిరణ్, కల్తీ కమల, భాను జవహర్ నెహ్రూ, భూపతి తిరుపతి, మొక్కల సంతోష్ రాణి వెంకటేష్, ననుబోతుల లింగన్న, వాసం వెంకన్న, బానోత్ వీరన్న, ఆవుల రమేష్, బుర్కా మల్లయ్య, బొల్లం రవి, బొల్లం అనిల్, అజ్మీర రమేష్ నాయక్, పస్తాం ఎల్లయ్య, జిమిడి శ్రీను, పసుల గట్టయ్య, పెక్క సమ్మయ్య, పస్తాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తొర్రూర్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

### ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి

*సెప్టెంబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తెలంగాణ సాయుధ పోరాటం లో ఓంకార్ పాత్ర అనే అంశంపై తొర్రూర్ తిరుమల గార్డెన్ లో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకొని ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నేత స్వాతంత్ర సమరయోధుడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు అమరజీవీ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర సదస్సు ను తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర సదస్సు కు వివిధ వామపక్ష కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజి రెడ్డి, చీపురు ఒదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస రావు, పార్టీ సభ్యులు సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిమ్ డ్రైవర్స్ పై పెంచిన భారం తగ్గించండి

### భద్రాచలం లో జరుగుతున్న ఆందోళన ను పరిష్కరించండిటీ జి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

*సెప్టెంబర్ 11, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:భద్రాచలం డిపోలో టీమ్ సర్వీస్ లలో పెంచిన పని భారం తగ్గించాలని, చట్టం ప్రకారం డ్యూటీ లు సవరించాలని తదితర డిమాండ్స్ పై టిమ్ డ్రైవర్స్ డ్యూటీ కి వెళ్లకుండా ఉన్నారని, 3 రోజులు కావస్తున్నా ఆర్టీసీ అధికారులు స్పందించక పోవడం అన్యాయం అని, తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించి ఆందోళన విరమింప చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, వి ఎస్ రావు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సమస్య పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడ్డ టిమ్ డ్రైవర్స్ కు మరియు సెప్టెంబర్ 11 న ఎర్ర బ్యాడ్జెస్ పెట్టుకొని విధులు నిర్వహించి పోరాటం లో ఉన్న వారికి మద్దతు తెలియ చేసిన కార్మికులకు అభినందనలు తెలియచేస్తున్నది అని అన్నారు. నిజానికి ఇంతకు ముందు బీహెచ్ఈఎల్ వరకు తిరిగే సర్వీస్ లను ఎం జి బి ఎస్ వరకు కుదించి 2024 నవంబర్ లోనే మస్టర్ లను తగ్గించారు. దానికి వ్యతిరేకంగా ఆనాడు కార్మికులు ఆందోళన చేయడం తో పాటు, బీహెచ్ఈఎల్ వరకు సర్వీస్ లను నడిపించాలని కోరుతూ ప్రజలు, సిఐటియు లాంటి కార్మిక సంఘాలు కూడా ఆందోళన చేసారు. ఫలితంగా వాటి అమలును నిలిపి వేశారు. డిపో మేనేజర్ కు హైదరాబాద్ బస్ భవన్ కు ట్రాన్స్ఫర్ అయి త్వరలో రిలీవ్ అయ్యే సమయం లో ప్రతిష్ట కు పోయి వాటిని అమలు లోకి తెచ్చారు. కార్మికులు చేయగలుగుతారా లేదా అనే దానిని పట్టించుకోకుండా విపరీతంగా సర్వీస్ కిలోమీటర్లు పెంచడం వంటివి చేయడం తో కార్మికులు డ్యూటీ చేయలేని పరిస్థితిని వల్ల ఈరోజు న విధులకు హాజరు కాకుండా పోరాటం లో ఉన్నారు. ఆందోళన విస్తరించక ముందే రీజియన్ స్థాయి అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించి, ఆందోళన విరమింప చేయాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు.

## కర్ణాటక శాసన మండలిలో విఖఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారం

### - హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు..




..రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 11కర్ణాటక మాజీ మంత్రివర్యులు లేట్ బేగనే రామయ్య గారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కర్ణాటక శాసన మండలిలో కొత్త సభ్యురాలిగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ !! పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు హాజరయ్యారు..ఈ కార్యక్రమం గురువారం ఉదయం విధాన సౌధలోని బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగింది. ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కర్ణాటక శాసన మండలిలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం కాంగ్రెస్ పార్టీకి బలాన్నిచ్చే దిశగా, అలాగే ఎన్ఆర్ఐలతో రాష్ట్రానికి ఉన్న అనుబంధాన్ని మరింతగా బలపరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు..ప్రమాణ స్వీకార వేడుకకు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరతి కృష్ణకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్‌లో ప్రజాసేవలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షి ంచారు..ఈ కార్యక్రమానికి లేట్ బేగనే రామయ్య కుటుంబం ఆతిథ్యం వహించింది.

## కృష్ణ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి

*సెప్టెంబర్11 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)*

63వ డివిజన్లోని కృష్ణ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కృష్ణానగర్ కాలనీవాసులు సిసి రోడ్లు లేక వాటర్ పైప్లైన్ లేక నానా ఇబ్బందులు పడ్డారు ఈ సమాచారం కార్పొరేటర్ ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సిసి రోడ్లను మంజూరు చేశారు డివిజన్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంది నూరి కుమార్ స్వామి క్రాంతి భరద్వాజ్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు



## రౌడీ షీటర్లు సతప్రవర్తనతో మెలగాలి

### ఎస్.హెచ్.ఓ, పుల్యాల.కిషన్



*సెప్టెంబర్11 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)*

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను మడికొండ పోలీస్ స్టేషన్ కు పిలవడం జరిగింది. ఈ సందర్భంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచన మేరకు రౌడీ షీటర్లను ప్రతి నెల క్రమం తప్పకుండ విధిగా స్టేషన్ కు హాజరు కావాలని సూచించారు. అంతే కాకుండా వారి జీవన స్థితి గతులను వారి ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా రౌడీ షీటర్లు వారి నేర ప్రవృత్తిని విడనాడాలని ఎటువంటి నేరాలకు సంబంధించిన చర్యలలో పాల్గొనకూడదని ఎవరైనా నేరాలలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక పోలీస్ సిబ్బంది అందరు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుడి చేతివాటం

### మిడ్ డే మిల్స్ లో కార్మికుల వేతనం పై కన్నేసిన ఉపాధ్యాయుడు

*రాయపర్తి, ప్రభాతవార్త సెప్టెంబరు 11*

ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేతివాటం ప్రదర్శించి మధ్యాహ్న భోజన నిర్వాహకుల నుంచి డబ్బులు తీసుకున్న ఘటన చోటు చేసుకుంది. గుమడవెల్లి వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు విడుదల చేసింది. పాఠశాలలో భోజనం వండుతున్న కార్మికుల అకౌం ట్ లో రూ.41 వేలు జమ అయ్యాయి. విషయం తెలుసుకున్న సదరు ఉపాధ్యాయుడు మధ్యాహ్న భోజన కార్మికులను పిలిచి మీకు ఎంత డబ్బులు వచ్చాయి, ఇప్పుడు ఎంత ఉన్నాయని ఆరా తీశారు. కార్మికులు రూ.20 వేలు ఖర్చు అయ్యాయని, మరో రూ.21 వేలు ఉన్నట్లు వివరిం చారు. పై అధికారులు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పి కార్మికుల నుంచి రూ.20 వేల 500 తీసుకున్నారు. కార్మికురాలు మరొకిరిక చెప్పగా ఆమె ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల భగవాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ను డబ్బుల విషయంపై అడుగగా అలాంటి విషయం తన దృష్టికి రాలేదని చెప్పాడు. డబ్బుల విషయం అందరికి తెలియడంతో ఉ పాధ్యాయుడు గుమడవెల్లి వెంకటేశ్వర్లు మొఖం చాటేశాడు. డబ్బులు తీసుకున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల జీతం తీసుకునే ఉపాధ్యాయుడు ఇలా కార్మికుల పొట్ట కొట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

*రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 11.*



డిఆర్డిఎ పిడి , డిఆర్డి ఓ రామ్ రెడ్డి రాయపర్తి సెప్టెంబర్ 11:మండలం లో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు రాయపర్తి మండల కేంద్రం లో పెట్రోల్ బంక్ స్థలానికి , రూరల్ మార్ట్ ,రాయపర్తి సోలార్ ప్రాజెక్ట్ మొరిపిరాల స్థల లను డిఆర్డిఎ పి డి డిఆర్డి ఓ రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఆడిసనల్ డిఆర్డిఓ రేణుక దేవి డీపీఎం దాసు, అనిల్ గార్లు ఏపీఎం రవీందర్ సీసీ స్వామి యాదగిరి సమ్మయ్య పావని ఎమ్మెస్ అధ్యక్షురాలు నీరజ, కార్యదర్శి రేష్మ, వివో ఏ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ను వినియోగించుకోండి

*ధర్మసాగర్ సెప్టెంబర్ 11 ( ప్రభాతవార్త)*



:జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్ ) ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం కొరకు వితంతువులు తహసిల్దార్ కార్యాలయము ధర్మసాగర్ లో దరఖాస్తు చేసుకోవాలని ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం 2023 జనవరి 1నుండి, భర్త వయస్సు 21నుండి 60 సంవత్సరాలు, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులు భర్త భార్య ఇద్దరివీ, బ్యాంకు అకౌంట్ (వితంతువుది) ధ్రువపత్రాలతో తాహసిల్దార్ కార్యాలయము ధర్మసాగర్ లో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కార్యాలయం నుండి దరఖాస్తులను సిబ్బంది పరిశీలించి దానిని జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తారని పూర్తి విచారణ అనంతరము లబ్ధిదారులకు 20వేల రూపాయలు ఖాతాలోకి డబ్బులు జమ చేస్తారని ఇంత చక్కటి పథకాన్ని గ్రామంలోని వితంతు లబ్ధిదారులు వినియోగించుకుని ఆర్థిక భారం నుండి దూరమవ్వాలని కోరారు.

# భావుపెట్ బస్టాండ్‌లో భూమికోసం నిరాహార దీక్ష

**రాజకీయ పలుకు బడితో మా పెద్ద నాన్న మా భూమిని కబ్జచేశాడు**

**పట్టా రద్దు చేయ్యక పోతే చావో రేవో.**

**రెవెన్యూ అధికారుల పనితీరుపై మండి పాటు**



ప్రభాతవార్త ఎల్కతుర్తి

భావుపేట గ్రామములో భూమిని స్వంత చిన్నైనా కబ్జా చేసిండని బాధిత కుటుంబాలు నిరాహారదీక్ష చేస్తూన్న ఘటన చోటు చేసుకుంది వివరాలకు వెళితే.భావు పెట్ గ్రామానికి చెందిన బత్తిని శరభయ్యకు ఆరుగురు కుమారులు 1 బత్తిని రాజయ్య 2 బత్తిని వెంకటేశ్వర్లు 3 బత్తిని యాదగిరి 4 బత్తిని కుమార స్వామి 5 బత్తిని సంపత్ 6 బత్తిని సుదీర్ ( ఆర్మీ) వీరికి వ్యవసాయ భూమి భావుపేట శివారులో గల 548/3.. 1 ఎకరం భూమి ఉమ్మడి ఆస్తిగాఈ భూమి20ఎండ్ల నుండి బత్తిని శరభయ్య పేరు వుంది ఈ భూమిని2005 లో 6గురు అన్నదమ్ములు పంచుకొని హద్దులు పెట్టుకోవడం జరుగగా ఈ అన్నదమ్ములకు ఒక్కో క్క రికి ఒక కూతురు ఉంది వారి పెళ్లిళ్లకు పసుపు కుంకాల కింద సేరి ఐదు గుంటల భూమిని రాసి ఇచ్చి హద్దులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ బత్తిని వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ 2009 లో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రాజకీయంగా కబ్జా చేసుకొని పట్టను మార్పిడి చేసుకోవడం జరిగిందని అన్నారు అందరి పెళ్లిళ్లకు ఇతను పెద్దమనిషి గా వ్యవహరించి ఒక్కొక్కరికి ఇవ్వడం జరిగింద ని మా చిన్నైన 2018 లో పట్టా చేసుకున్నట్లు మాకు తెలువ గా అప్పటినుంచి మేము అడుగగా భూమి నాదే.. మీకు లేదు అని అనగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడిన ఫలితం లేదని పాసు పుస్తకాలు ఉన్నాయని ధీమాతో మమ్ములను పట్టించుకోవడం లేదని మిగితా అన్నాతమ్ముల పిల్లలు మీడియాతో వివరించారు భూ భారతిలో అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది(2005 ) లో నుచ్చి పాత హద్దుల ప్రకారంగా మా భూమిలో మేమే కాస్తులో ఇప్పటివరకు ఉన్నాం అని గత నెలలో మా హద్దులను ట్రాక్టర్ తో భూమిని క్లీన్ చెయ్యగా హద్దుల ను చేర్పగాఈ విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్లో మా అక్కల మీద నా మీద ఫిర్యాదు చేశారని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ విచారణ చేసి ఆ భూమి మీ అందరిదీ అని తెలిపినప్పట్టికి వెంకటేశ్వర్లు కోర్టులో కేసు వేయడం జరిగ్నిధని అన్నారు ఈ భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ మొత్తం మానన్నల మా తాత పెరుమిదా నుండి మార్చుకొని బత్తిని వెంకటేశ్వర్లు భూమి నా సొంతం అని మాట మారుస్తూ 1995 లో నాకు పాస్ బుక్కు ఉందనీ నేనే కొన్నానను అని విడ్డూరంగా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. 2018 నుండి ప్రభుత్వ ఆఫీసు ల చుట్టూ తిరిగిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా తెలిపారు బత్తిని వెంకటేశ్వర్లు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కుటుంబానికి సంబంధించిన భూమిని పట్టచేసుకోవడం పై కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు..సర్వే నెంబర్ 118/36 119 నష్టపోయిన బాధితులకు అందరికీ న్యాయం చేయాలని ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి విన్నవించుకున్నట్లు వారు తెలిపారు...

# వరంగల్ వార్త

## రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా యోగాసనా క్రీడాకారుల ప్రభంజనం

వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త



తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో ఈ నెల 5,6,7 తేదీల లోజరిగినటువంటి ఆరవ తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ సబ్ జూనియర్ జూనియర్ ఛాంపియన్షిప్ జరిగింది అందులో 500 మంది పైగా యోగ విద్యార్థి విద్యార్థులు 26 జిల్లాల నుండి పాల్గొన్నారు.అందులో భాగంగా హైదరాబాద్ జిల్లా నుండి ఒక గోల్డ్ మెడల్ ఒక సిల్వర్ జ్యోతిర్మయి సూత్ర సాధించారు వారి కోచ్ మోహన్ సూత్ర ఏ ఐ ప్రహర్ష ఒక సిల్వర్ సాధించడం జరిగింది వారి కోచ్ స్నేహ శ్రీ చరిత మెరిట్ సాధించారు వారి కోచ్ రసజ్ఞ ఎం రోహిత్ సాయిబాబా వారి కోచ్ భార్గవ్ సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ చూసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ జాయింట్ సెక్రెటరీ యోగ రామ్ రెడ్డి టెక్నికల్ కార్యదర్శి తోట సతీష్ యోగ క్రీడాకారులను అభినందించారు. హైదరాబాద్ జిల్లా టెక్నికల్ సంయుక్త కార్యదర్శి స్నేహ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్, రంగారెడ్డి జిల్లా, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సాంకేతిక సంయుక్త కార్యదర్శి స్వప్న. జడ్జిలు పూరెల్లి సంతోష్ రెడ్డి పాల్గొన్నారని హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జయరాజ్ ఆర్యన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేరళ అర్బన్ కాన్ క్లేవ్ 2025 సదస్సుకు బల్దియా మేయర్

**రెండు రోజుల పాటు కొచ్చి లో సదస్సు**

వరంగల్ జిల్లా బ్యూరో, 11 సెప్టెంబర్ , ప్రభాతవార్త



కేరళ అర్బన్ కాన్ క్లేవ్ 2025 సదస్సు లో పాల్గొనడానికి నగర మేయర్ గుండు సుధారాణి గురువారం నగరం నుండి కేరళ( కొచ్చి) బయలుదేరి వెళ్లారు. కేరళ అర్బన్ పాలసీ 202550 లో భాగం గా "ఆకాంక్షి ంచే నగరాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలి సారి అర్బన్ కాన్ క్లేవ్ 2025 పేరు తో ఈ నెల 12,13 తేదీలలో కేరళ రాష్ట్రం లోని కొచ్చి లోగల బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో నిర్వహించే సదస్సు లో మేయర్ పాల్గొనిస్థిరమైన పట్టణ అభివృద్ధిలో వినూత్న అంతర్జాతీయ పద్ధతులను పాటించడం , నగరం లో చేపట్టి నిర్వహించిన కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని వివరించనున్నారు.

## అత్తను గొడ్డలితో నరికిన మేనల్లుడు

వెంకటాపురం ప్రభాత వార్త,



మద్యానికి బానిసైనా యువకుడు తన మేనత్తను గొడ్డలితో నరికి చంపిన ఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం రేపింది. విషయం పూర్వాపరాలలోకి వెళితే వీఆర్కెపురం గ్రామానికి చెందిన కొండగొర్ల విజయ్(29) తాగుడికి బానిసై, మద్యం తాగడానికి డబ్బుల కోసం తన మేనత్త వద్ద ఉన్న బంగారం కావాలని అనేకమార్లు కొండగొర్ల ఎల్లమ్మను ఒత్తిడి చేశాడు. ఈ క్రమంలో ఆమె బంగారం ఇవ్వకపోవడంతో గురువారం ఉదయం నిత్యవసర వస్తువులు కొనడానికి ఇప్పగూడెంలోని ఓ నిత్యవసర వస్తువుల దుకాణంలో కొనుగోలు చేయడానికి వెళుతున్న క్రమంలో మద్యం మత్తులో ఉన్న కొండగొర్ల విజయ్ గొడ్డలితో ఎల్లమ్మను(65) నరకడంతో ఘటన స్థలంలోనే ఆమె మృతి చెందింది.ఈ ఘటనపై మృతురాలు చెల్లి అయిన బాడిస దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

## యూరియా సమస్యలను వెంటనే తీర్చాలి

**తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు హెచ్. భాస్కర్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో వార్త దినపత్రికతో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు వరికల కిషన్ రావు ఆదేశాలమేరకు జిల్లా వ్యవసాయ అధికారికి రైతులు పడుతున్న ఇబ్బందులపై వ్యవసాయ అధికారికి రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు వారు మాట్లాడుతూ యూరియా కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నిరేతి న్నట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా అన్నారు రైతులు బాగుంటేనే దేశం బాగుంటదని యూరియా కొరత తో పాటు సమస్యలను తలెత్తకుండా రైతుల సమస్యలను వెంటనే తీర్చాలని జిల్లా వ్యవసాధికారి కి గురువారం రోజున రాతపూర్వకంగా రైతుల డిమాండ్ నోట్లను అందించినట్లు ఈ సందర్భంగా అన్నారు అలాగే పెస్టిసైడ్ సంబంధినవి ధరలు తగ్గాలని రైతులు పండించినపంటకు సరైన గిట్టుబాటు ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు వరికల కిషన్ రావు తో పాటు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అధ్యక్షతన, విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో టాస్‌వేసి కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ, పి.జి. ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ టోర్నమెంట్‌లను ప్రారంభిస్తూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడాపోటిలలో గెలుపు ఓటమిలు ప్రధానంకాదు, పోటిలలో పాల్గొనటమే ప్రధానం అన్నారు. ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ మొత్తం 22టీంలు పాల్గొంటున్నారని, 11వ తేదిన క్వార్టర్ ఫైనల్స్, 12వ తేదిన సెమి ఫైనల్స్, ఫైనల్స్, బహుమతుల ప్రధానం ఉంటుంది అన్నారు. విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నేతృత్వంలో జరుగుతున్నాయన్నారు. స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, డాక్టర్ సోమన్న, డాక్టర్ బి.కుమారస్వామి, ఎస్.కిరణ్ కుమార్, సుమన్, కిషన్, బుచ్చయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి బాలున్ని బలితీసుకున్న తేజస్వీ స్కూల్

వరంగల్ క్రైం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



హన్మకొండ మండలం నయీమ్ నగర్ లోని తేజస్వీ పాఠశాలలో పదో తరగతి చదువుకునే విద్యార్థి జయంత్ వర్ధన్ అస్వస్తకు గురై ప్రాణాలు కోల్పోయాడు. గురువారం పాఠశాల గ్రౌండ్ లో నాలుగు రౌండ్లు పరిగెత్తి స్పృహ కోల్పోయినట్లు తోటి విద్యార్థుల ద్వారా ప్రచారం జరుగుతోంది. విద్యార్థి బంధువులు అబ్బాయి అస్వస్థకు గురైన వెంటనే హాస్పిటల్ కు తరలించి తల్లిదండ్రులకు సమాచారం అందిస్తే చనిపోయే పరిస్థితి ఉండేది కాదని వాపోతున్నారు. అయినా ఉదయం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు పరుగులు తీయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉదయం స్పోర్ట్స్ పిరియడ్ కాదని సాయంకాలం ఆటల సమయం ఉంతుందని వాదిస్తున్నారు. కావాలనే ర్యాంకులకోసం పిల్లలను మానసికనగా వత్తిడి చేయడం, గ్రౌండ్లో పరుగులు పెట్టించడం లాంటివి చేయడంతో అబ్బాయి చనిపోయాడని చెబుతున్నారు. లేని పోనీ పనీస్మెంట్స్ విధించడమే కాకుండా అస్వస్థకు గురైనా నిరక్ష ్యంల్లో చేయడంతోనే అబ్బాయి చనిపోయాడని తేల్చి చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేయడం కాకుండా సమగ్ర విచారణ చేసి పాఠశాల యాజమాన్యం పై కఠినంగా శిక్సించాలని కోరుతున్నారు. అప్పుడే ఇలాంటి సంఘటనలు ఇతర విద్యార్థులకు జరగకుండా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘనపై స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఉదయం అబ్బాయి స్పృహ కోల్పోవడంతో హాస్పిటల్ కు తరలించగా చనిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని తదుపరి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## చౌడారం మోడల్‌స్కూల్ ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

### - పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జనగామ మండలం చౌడారం లోని మాడల్ స్కూల్, కేజీబీవీని గురువారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను



తొలగించాలని, శానిటేషన్ నిర్వహించాలన్నారు. విద్యార్థులు కూడా వారి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఆహారం మెనూ ప్రకారం ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని, విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం



9,10వ విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం ఎన్ని గంటలకు నిద్రలేస్తున్నారు లేచాక మీరు ఎ ఎ పనులకి ఎంత సమయం కేటాయిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావాలంటే ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు రోజూ యోగా, ధ్యానంపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. గురువారం లింగాలఘన్పూర్ మండలం నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులకు 2025-26 విద్యాసంవత్సరం నుండి నూతనంగా ప్రారంభించిన పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్లు వివరించిన అంశాలను తరగతిలో అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆ అంశాలలో ముఖ్యంగా యోగ, మెడిటేషన్ ప్రక్రియలను గురించి ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రతీపాఠశాలలో విద్యార్థులకు రోజు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఉండి రోజువారి పాఠ్యాంశాలను అర్థం చేసుకొని అవగాహన చేసుకుంటారని చెప్పారు. యోగ, మెడిటేషన్ ప్రక్రియ ల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, చదువు కోవాలన్న శ్రద్ధ, మానసిక పరివక్వత పెరిగి పాఠ్యాంశాలపై ఆసక్తి పెంచుకుంటారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రారంభించిన దిక్సూచి కార్యక్రమం గురించి కూడా ఉపాధ్యాయులకు వివరించి ప్రతిరోజు 30నిమిషాలు అన్ని పాఠశాలల విద్యార్థులకు వివరించాలని చెప్పారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను భౌతికంగా, మానసికంగా, సామాజికంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ప్రతీరోజు అన్ని పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు మరుకుగా ఉండి విద్యార్థులకు ప్రేరణ అందించాలని అందుకు ముందుగా వారందరు ఫిజికల్ ఫిట్‌నెస్‌తో ఉండాలని అప్పుడు మాత్రమే విద్యార్థులకు స్ఫూర్తి గా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, ఎంఇఓ విష్ణుమూర్తి, డీఆర్‌పీలు మనోజ్, హనుమంతరావు, అశోక్, సంగీత మాధురి, దిలీప్, జనగాం డివిజన్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంట తుదిదశ పనులు వేగంగా చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

బతుకమ్మ కుంటలో తుదిదశ పనులు వేగంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మకుంటలో అందమైన



రంగులతో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్‌లను సెక్షన్ల వారీగా జిల్లా అధికారులతో, ఇంజనీరింగ్ అధికారులతో వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించారు. వాచ్‌టవర్స్, ఐలవ్ జనగామ బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించారు. చిల్డ్రన్ పార్క్‌ను సందర్శిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లైటింగ్ పనులను, పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కలపై సంబంధిత శాఖ అధికారితో మాట్లాడుతూ పార్క్‌ను అందంగా తీర్చిదిద్దాలన్నారు. పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఉద్యానశాఖ అధికారి శ్రీధర్ రావు ఉన్నారు.



## మన్‌సాన్‌పల్లి ఫారెస్ట్ సీతాఫలాల వేలం ఆదాయం రూ.3.31లక్షలు

### - జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని మాన్సాన్‌పల్లి గ్రామపంచాయతీ నందు మండల రిజర్వ్ ఫారెస్ట్ లోని సీతాఫలముల వేలం పాటలు గురువారం నిర్వహించారు. గత ఏడాది వేలం పాటలో రూ.1,72,000 లభించింది. ఈ ఏడాది గురువారం గ్రామపంచాయతీలో జరిగిన వేలంపాటలో రూ.3,31,000 ఆదాయం లభించింది. ఈ వేలంపాటను హక్కు దారుడుగా పొన్నం కృష్ణ కాంత్ దక్కించుకోగా ఏడాది సీతాఫలాలు తెంపుకునే హక్కును ఫారెస్ట్ అధికారులు వారికి కల్పించారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఎఫ్ఎస్ఓ రమేష్, ఎఫ్బిఓ ధర్మరాజ్, డీఆర్ఓ ఇజాజ్, ఎఫ్‌బీఓ రమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ పంజాల తార్మశ్రీధర్ గౌడ్, కారోబార్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## బాలికలకు పోక్సో చట్టంపై అవగాహన

### - సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణగా పోక్సో చట్టం రూపొందించారని, ఈ చట్టంపై పద్దెనిమిది సంవత్సరాలలోపు బాలికలు తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ అన్నారు. జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ గురువారం జనగామ మండలం చౌడారం గ్రామంలోని తెలంగాణ మోడల్ హైస్కూల్ జూనియర్ కాలేజీ బాలికలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షణగా ఈ చట్టమును రూపొందించారని అన్నారు. 18సంవత్సరాలలోపు బాలికలు ఈచట్టం గురించి తప్పకుండా తెలుసుకోవాలన్నారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లగురించి వివరించారు. ఒక్కసారి ఎవరైనా అది బ్యాడ్‌టచ్ అని తెలిస్తే వెంటనే దానిని గట్టిగా ఖండించాలని, పోనీలే అని వదిలేస్తే అది క్రమక్రమంగా మీ జీవితానికి ప్రమాదంగా తయారవుతుందన్నారు. మొదటి తప్పునే క్షమించకుండా ఉంటే రెండవ తప్పుచేసే అవకాశం వారికి ఇవ్వకుండా ఉంటారన్నారు. మొదటి తప్పుతోనే మీరు నమ్మిన వారికి చెప్పండి లేదా పోలీసువారికి గాని, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గాని, లేదా జిల్లా న్యాయసేవ అధికారి సంస్థకు గాని తెలియజేయాలన్నారు. మీరు చెప్పిన ఏ విషయాన్ని బయట ఎవరికీ చెప్పరని, రహస్యంగా ఉంచుతారని తెలియజేశారు. ఈ రోజుల్లో ఆడపిల్లలు మగవారికి దూరంగా ఉండాలని అన్నారు. అందరూ మంచివారు కాదు మిమ్ములను ఎవరన్నా అనుసరిస్తే జాగ్రత్తగా ఉండాలని, మీ దగ్గర చెడ్డ మాటలు మాట్లాడిన, వీడియోకాల్స్ తో ఇబ్బంది పెట్టిన, మిమ్మల్ని టచ్ చేయాలని ప్రయత్నించిన వారికి వెంటనే దూరంగా ఉండండి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్(ఐసీడీఎస్) ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్, మిషన్ శక్తి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కె.శారద మాట్లాడుతూ బాలికలు పోషకాహారంపట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీపండ్లను, ప్రతి కూరగాయలను, జొన్న అన్నము, రాగి అన్నము కూడా తినాలని అన్నారు. బాలికలు ఎక్కువగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. బాలికల ముఖ్యంగా ఎవరినీ నమ్మరాదన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ తో పాటు మిషన్ శక్తి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కె.శారద, తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సుధీర్‌రెడ్డి, పిఎల్‌వి శేఖర్, పిఎల్‌వి జితేంద్ర పాల్గొన్నారు.






# విద్యార్థినీలు క్రీడా సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

విద్యార్థినీలు విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో రాణించినప్పుడు ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఈసం నారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలోనూ రాణించాలని సూచించారు. ఈ లక్ష్య సాధనకు




ఎన్ఎస్ఎస్ ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అలాగే దేశాభివృద్ధికి ఆటంకాలైన మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనలను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు మాట్లాడుతూ నూతన విద్యార్థులు తప్పనిసరిగా ఎన్ఎస్ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకుని యూనివర్సిటీ నిర్వహించే వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, బిక్షపతి, రాజ్‌కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి పున్నం కృష్ణమూర్తి తల్లి నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ మృతురాలు కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రానా ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మృతురాలు కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని. వినయ్ గౌడు పేర్కొన్నారు. పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు. ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి. భూక్య మైబు. గుర్రపు నరేష్. మండల కోశాధికారి మురికి మనోహర్రావు. సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు. కక్కర్ల సమ్మయ్యా. ఊట్కూరు చిరంజీవి. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట వారోత్సవాలు గ్రామగ్రామాన జరుపాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు గ్రామగ్రామాన జరుపాలని సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి అన్నారు. నర్సంపేట మండల కమిటి సమావేశం గురువారం నర్సంపేట పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కామ్రేడ్ కత్తి కట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో నాటి నైజాం సర్కారును వారి తాబేదారులైన గ్రామాలలోని దొరలు, భూస్వాములు, దేశ్ముకులను, రజాకార్లను తరిమికొట్టి తెలంగాన ప్రాంతంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాట గొప్పదనమని ఆ పోరాటాన్ని ఈ మధ్యకాలంలో ఆ పోరాటం తో సంబంధం లేని బిజెపి, ఆ పోరాటం హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే విధంగా చరిత్రనూ వక్రీకరీస్తు ఆ పోరాటాన్ని తక్కువచేసి, మాట్లాడుతున్న దని ప్రభుత్వము నైజాం అయినప్పటికీ గ్రామాల్లో ప్రజలను పీడించింది దొరలు దేశ్ముకులు హిందువులే అనిఅన్నారు. ఆ పోరాటంలో కుల మతాలకతీతంగా పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడారని అన్నారు. చరిత్రనూ వక్రికరిస్తున్న బీజేపీ మతోన్మదన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటి సభ్యులు ఎస్కే అన్వర్, పెండ్యాల సారయ్య, రాజులపటి సురయ్య, జినుకల చంద్ర మోళి, వీ. వనచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు గురువారం క్రీడా దుస్తులను అందించారు. విద్యార్థులు కోకో విభాగంలో మరింత రాణించాలని, లక్ష్యంతో పాఠశాల ఉపాధ్యాయుడు శశిధర్ 12మంది క్రీడాకారులకు టీషర్ట్స్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు, విద్య, పోటీ పరీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంతో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు క్రీడా పోటీల్లో సైతం సత్తా చాటాలన్నారు. కాగా టీషర్ట్స్ అందించిన ఉపాధ్యాయుడికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, సుందర్, వర్దెల్లి సతీష్‌కుమార్, హంస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలను సందర్శించిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రొఫెసర్ ఈసం నారాయణ కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సందర్శించారు, ప్రొఫెసర్ ఒక ప్రత్యేక శిబిరంను నిర్విహించడానికి ఎన్ఎస్ఎస్ నిధులను ఉపయోగించడంపై విలువైన మార్గదర్శకత్వాన్ని అందించాడు. ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మా విద్యార్థులను చురుకుగా పాల్గొనడానికి ప్రేరేపించారు. ఈ సందర్భంగా కళాశాల లో నిర్విహిస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమలను చక్కగా నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపాల్‌ను సిబ్బంది విద్యార్థులును అభినందించారు. మా క్యాంపస్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి, మొత్తం అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచడానికి ఎన్ఎస్ఎస్ నిధులను ఉపయోగించడంపై ప్రొఫెసర్ నారాయణ సలహాలను అందించారు. మా కళాశాలకు రెండవ యూనిట్‌ను మంజూరు చేశారు. ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటిపన్నులు వసూలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



గ్రామాల్లో వంద శాతం ఇంటి నల్లా పన్నులు వసూలు అయ్యేలా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. మండలంలోని గిర్నిబావి గ్రామ పంచాయతీ రికార్డులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. డ్రైనేజి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్‌లు పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక దిగుబడులు

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని ముద్ధంపురం గ్రామంలో 70 ఎకరాలులో ఇఫ్‌కో కంపెనీ సహకారంతో డ్రోన్ ఉపయోగించి నానో యూరియా ను స్ప్రే చేయించి రైతులను అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సంపేట దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల నత్రజని భూమిలో పెరుగుతోందని, డ్రోన్ లను వాడడం ద్వారా తక్కు శ్రమతో స్ప్రే చేయవచ్చునన్నారు. నానో యూరియా వడకం థో నేల ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ధర్మస్థల కేసు దర్యాప్తును వేగవంతం చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



కర్ణాటక ప్రభుత్వం ధర్మస్థల కేసులో శాస్త్రీయమైన నిష్పక్ష పాతంగా దర్యాప్తును వేగవంతం చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క అన్నారు. గురువారం పట్టణం లోని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో చెక్కుల విజయ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలక్క మాట్లాడుతూ కర్ణాటకలోని ధర్మస్థల ఆలయం చుట్టు పక్కల వందలాది బాలికలు, మహిళల సామూహిక హత్యాచారాలు, లైంగిక దాడులు, హత్యలు జరిగాయన్నారు. ఇప్పటి వరకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తును పూర్తి చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా దర్యాప్తును వేగవంతంగా చేసి కృరత్వానికి కారణమైన కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం పీవోడబ్ల్యూ డివిజన్ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జక్కుల విజయ, ఆకుల శరణ్యలు ఎన్నిక కాగా సంధ్య వీరలక్ష్మి, సమ్మక్కలను ఎంపిక చేశారు.

# భూపాలపల్లిలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

భూపాలపల్లి పట్టణంలో త్వరలోనే భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలో సగర(ఉప్పర) కులస్తుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లిలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటు చేయడానికి తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని ఎమ్మెల్యే



తెలిపారు. భగీరథ మహర్షి గంగను భూమిపైకి తీసుకువచ్చి ప్రజలకు అందించిన మహనీయుడని ఎమ్మెల్యే అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా మన సమాజంలో నీటి ప్రాధాన్యతను, మహర్షి కీర్తిని భవిషత్తు యువతరానికి గుర్తు చేసే అవకాశం లభిస్తుందన్నారు. విగ్రహ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఆయన తపస్సు, కృషి, త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సగర కుల పెద్దలు ఎమ్మెల్యేకు అందజేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**చిట్యాల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం మండలంలోని కైలాపూర్ , ఏలేటి రామయ్య పల్లి గ్రామాలో గురువారం సందర్శించారు. పత్తి, వరి, మిర్చి పంటలను సందర్శించి, పరిశీలించారు .ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త , కోఆర్డినేటర్ డాక్టర్ ఏ విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు, తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటర్ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలనీ సూచించారు. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రా ములు 1 గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలనీ సూచించారు.పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి ఆరు నుండి ఎనిమిది లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.అలాగే రసం పీల్చే పురుగుల నివారణకై వేప నూనె (1500 పి పి ఎం) ఎకరాకు లీటర్ మందు చొప్పున , అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లునికామైడ్ 0.25 మీ. లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వరి పంటలో కాండం తొలచు పురుగు ఆశించడం జరుగుతుందని, కాండం తొలిచే పురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోలు 0.3 మి లీ చొప్పున లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలనీ,పొలాల్లో నాటుకున్న మిర్చి పంటలో వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కల మొదళ్ల లో 1 గ్రాము కార్బెండజిమ్ చొప్పున లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆయన వెం శాస్త్రవేత్తలు డా వెంకట రాజకుమార్, డాక్టర్ ఆర్. విశ్వతేజ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌కు విద్యార్థి ఎంపిక

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ హైదరాబాద్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి గారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ ను జిల్లా పరిషత్ హై స్కూల్ భూపాలపల్లి నందు నిర్వహించడం జరిగింది. క్వాంటం బిగిన్స్, పొటెన్షియల్ మరియు చాలెంజ్ అనే అంశంపై ఎనిమిది నుండి పదవ తరగతి విద్యార్థులకు ఈ సైన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా సైన్స్ అధికారి శ్రీ బి. స్వామి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సైన్స్ లో వచ్చే కొత్త అంశాలను, సూత్రాలను తెలుసుకోవాలని చదువు కొనసాగిస్తూనే సైన్స్ ను కూడా నేర్చుకోవాలని తద్వారా జ్ఞానవంతులుగా తయారయ్యే ఆస్కారం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాస్త్ర జ్ఞానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రతిభకనపర్చిన విద్యార్థి బి. పవన్ కుమార్ జడ్పిహెచ్ఎస్ భూపాలపల్లి విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడినారు. వీరితోపాటు మూడు కన్సోలేషన్ బహుమతులుగా టీ. సృజన ఆదర్శ హై స్కూల్ కాటారం. ఎస్. సంకీర్తన జడ్పిహెచ్ఎస్ మాహదేవ్ పూర్. కే .ఉల్లాసన్న జడ్పిహెచ్ఎస్ సూరారం అనే విద్యార్థులు ఎంపిక కాబడినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అన్నపూర్ణ ప్రధానోపాధ్యాయులు కాళేశ్వరం , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోనె శ్రీనివాస్ గారు, బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు బి. ప్రభాకర్ రెడ్డి గారు, జూరీ మెంబర్స్ గా రాజేంద్రప్రసాద్ , స్వామి పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన చేపట్టిన ఘటన సుభాష్ కాలనీలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్కాలనీకి చెందిన అల్లి రమ్య తన భర్త సంతోష్ తో గొడవలు జరిగి ఎల్బీనగర్లోని తల్లీగారింటి వద్ద ఉంటోంది. గత 9 ఏళ్లుగా తనను, తన కుమార్తెను పట్టించుకోకుండా భర్త నిరక్ష ్యంల చేస్తున్నాడని ఆరోపిస్తూ గురువారం భర్త ఇంటికి వచ్చి ఇంటి ముందర కోర్చోని న్యాయం చేయాలంటూ కుమార్తెతో కలిసి ఆందోళనకు దిగింది. ఆమెకు పట్టణంలోని మహిళా సంఘాల నాయకులు కాలనీవాసులు మద్దతు తెలిపారు.



# శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలో పనులు ప్రారంభం

**రేగొండ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలో అభివృద్ధి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. కొద్ది రోజుల క్రితం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ. 2 కోట్లతో స్వామివారి కొండపైకి ఎక్కే భక్తుల కోసం మెట్ల వెడల్పు, కోనేరు, నీటి గుండం ల మరమ్మత్తు పనులను అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపనలు చేశారు. కాంట్రాక్టర్ లు పనులు ప్రారంభించారు. ముందుగా మెట్ల వెడల్పు కార్యక్రమాన్ని పూర్తి చేసేట్టుగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారు లక్కం రాములు, సూర బాపురావు, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు పల్నాటి శ్రీను, సిద్ధ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**రేగొండ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



తోటి ఆటో డ్రైవర్ తండ్రి మృతి చెందడంతో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గోరి కొత్తపల్లి మండలంలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులు కొండ రాజేశ్వర్ తండ్రి ధర్మయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గురువారం ఆటో యూనియన్ నాయకులు పరామర్శించారు. ఆటో యూనియన్ లోని తోటి డ్రైవర్లు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి మేమున్నామనే భరోసా కల్పించారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, క్యాషియర్ మార్క కమలాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కడారి విక్రమ్ చేయూత

**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రానికి చెందిన సద్దాం అనే యువకుడు ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. మృతునికి భార్య, నాలుగు సంవత్సరాల కూతురు ఉంది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆపద సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. మృతుడి కుటుంబానికి 25కేజీల బియ్యం, 5లీటర్ల నూనె, నెలకు సరిపడా రూ.1000నగదును మృతుని భార్యకు అందజేశారు. పరామర్శలో ఆత్మకూరి కుమార్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, మంత్రి ప్రవీణ్, తరుణ్, అంజి, ఇమ్మాన్యుయల్, తదితరులు ఉన్నారు.

# గాయపడిన స్నేహితునికి ఆర్థిక సాయం

**రేగొండ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

టైర్ల కొట్టు షాపులో టైర్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశత్తు గాయపడిన వ్యక్తికి తన స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన క్యాతం విజేందర్ గత వారం రోజుల క్రితం ట్రాక్టర్ టైర్ రిపేర్ చేస్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తన కాలు, చేయి విరిగిపోగా తీవ్ర రక్తస్రావం అయింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విజేందర్ కు తన ఇంటర్మీడియట్ స్నేహితులు గురువారం నారాయణపురం లోని తన ఇంటికి చేరుకొని పరామర్శించారు. విజేందర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తనకు ధైర్యాన్ని నింపి మేమున్నామనే భరోసా కల్పించారు. 9 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేందర్ స్నేహితులు పెంబర్తి విజయ్, మద్దెల జీవన్, బర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**-జిల్లాలో యూరియా కొరత లేదు**

**-ఇప్పటి వరకు 27వేల 347మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో సహకార, వ్యవసాయ శాఖ సమన్వయంతో సహకరా సంఘాల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని జిల్లాలో యూరియా కొరత ఉందని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని జిల్లా జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా కలెక్టర్ సుధీర్‌రాంనాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం 18మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 64కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 27వేల 347మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేయడం జరిగిందన్నారు. అదనంగా మరో 10కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని అందులో ఇప్పటికే లైసెన్స్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియా నిల్వ చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3లక్షల 70వేల ఎకరాల పంట సాగుచేయడం జరుగుతుందని, కలెక్టర్ నిత్య పర్యవేక్షణలో రైతులకు వారి గ్రామాల్లోనే తాత్కాలిక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి యూరియా అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి 2500ఏకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబందిత కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులతో స్వయంగా మాట్లాడి వారిలో భరోసా నింపుతున్నాడన్నారు. రైతు భరోసా పోర్టల్‌లో ఉన్న వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణి చేయడం జరుగుతుందని రైతులు తమ యొక్క పాస్‌బుక్, ఆధార్‌కార్డు జీరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు. రామగుండంలోని యూరియా తయారి కర్మాగారంలో సాంకేతిక లోపంతో కొంతమేర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని తద్వారా ఇతర ప్రాంతాల నుండి యూరియాను దిగుమతి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కలెక్టర్ హైద్రాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషిచేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వారి వెంట డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఐఎఫ్‌టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

బయ్యారం,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలకేంద్రంలో ఈ నెల 13,14తేదీల్లో జరిగే ఐఎఫ్‌టియు రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల కార్మిక ఉద్యమ చరిత్ర కలిగిన ఐఎఫ్‌టియు చారిత్రాత్మకమైన ఉద్యమాలను నిర్మించిందన్నారు. కార్మికవర్గ సమస్యలపై స్థానికంగా, రాష్ట్రస్థాయిలో స్వతంత్ర్య పోరాటాలను చేపట్టి కార్మికులకు విజయాలు సాదించి పెట్టిన చరిత్ర ఇఫ్ట్‌కు ఉందన్నారు. కేంద్రప్రభుత్వం 44రకాల కార్మిక చట్టాలలో 29రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. కార్మికవర్గంలో సుమారు 43కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తించక వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో దీర్ఘకాలిక సమస్యలపై మరిన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయడం కోసం తగిన ఉద్యమ కార్యాచరణను రూపొందించు కోవడం జరుగుతుందన్నారు. ఏనుగుల మురళి, కొదుమూరి నాగేశ్వర్‌రావు, ఐకే శేషు, యాకుబ్‌పాషా, నేతకాని రాకేష్ పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా యూరియా పంపిణీకి చర్యలు

**-మరిపెడ సహకార పరపతి సంఘం చైర్మన్ యాదగిరిరెడ్డి**

మరిపెడ,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి రైతుకు యూరియా అందించడం జరుగుతుందని మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మరిపెడ క్లస్టర్‌కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో రైతులకు సరిపోయే యూరియా అందుబాటులో ఉందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. రోజువారి వచ్చే యూరియా వివరాల సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్‌చందర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ కుమార్, తహశీల్దారు కృష్ణవేణి, ఏవో వీరాసింగ్ పాల్గొన్నారు.

## లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 27న జరిగే లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ సమితి బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసి చైర్మన్ డాక్టర్ బానోత్ జగదీశ్వర్‌నాయక్, వైస్‌చైర్మన్ గుగులోతు కిషన్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డిఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో బోడ రమేష్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించాలని ఆదివాసీ నాయకులు తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే వెనక్కితీసుకొని సమస్త లంబాడీలకు క్షమాపణ చెప్పాలని లేనియెడల వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 1976లో రాజ్యాంగబద్దంగా, చట్టబద్ధంగా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని తెలిపారు. సుప్రింకోర్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు, రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ వైఖరిని వెంటనే చెప్పాలని లేనియెడల రాబోయే రోజుల్లో మీ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. అనంతరం ఎన్నుకున్న కమిటీలో చైర్మన్‌గా డాక్టర్ బానోత్ జగదీశ్వర్‌నాయక్, వైస్‌చైర్మన్‌గా గుగులోకి కిషన్‌నాయక్, ప్రధాన సలహాదారుగా డాక్టర్ వెంకట్రాములు నాయక్, కన్వీనర్లుగా బోడ రమేష్‌నాయక్, భీమానాయక్, హటియానాయక్, లక్ష్మణ్‌నాయక్, మోహన్‌నాయక్, కో కన్వీనర్లుగా రాందాస్‌నాయక్, బిచ్చునాయక్, సురేష్‌నాయక్, చందులాల్‌నాయక్, మంగిలాల్, రవీందర్, మల్సూర్, లాల్‌సింగ్, సూర్యప్రకాష్, స్వప్నబాయి,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి తహశీల్దారు సన్మానం

బయ్యారం,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



మండల తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నరేందర్, టి.వెంకన్న, జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాము, వెంకన్నలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పరిపాలన అధికారులుగా విధులు నిర్వహించేందుకు బదిలీ, ప్రమోషన్లపై ఈ నెల 9న వెళ్లినట్లు తెలిపారు. నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లికి తుర్క వెంకన్న, గూడూరు మండలం బొద్దుగొండకు నరేందర్, గోవిందాపురానికి రాము, దామరవంచకు వెంకన్నలు గ్రామ పరిపాలన అధికారులుగా వెళ్లినట్లు తెలిపారు. గురువారం బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి మండల తహశీల్దారు నాగరాజు సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు సందీప్, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, చిరంజీవి, ముత్తయ్య, శ్రీవాస్తవ, జ్యోతి, స్వరూప, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో కుర్చీల వితరణ

గార్ల,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



మండలంలోని ముత్తితండా అంగన్వాడి స్కూల్ సౌకర్యాలేమితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని రూన్‌వాల్ వీరన్న తన స్నేహితుడు పుల్లూరుకు చెందిన నూతలపాటి సంపత్‌కు వివరించగా అతడు సహాయం చేయడానికి ముందుక వచ్చాడు. ఈ మేరకు పిల్లల కోసం కుర్చీలు, పలకలు, బోర్డు, బలపాలు తదితర వస్తువులను తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. పుల్లూరుకు చెందిన సంపత్ ఉద్యోగరిత్యా మలేషియాలో ఉంటున్నాడు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పార్వతి, గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్, ఆయా చంద్రావతి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, గ్రామ పెద్దలు బద్రునాయక్, రాజేష్, మమత, రజిని, బిందు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరి సంతకాలు చేశారని అంగన్వాడి టీచర్‌పై పిర్యాదు

మరిపెడ,సెప్టెంబర్11,ప్రభాతవార్త:



చిన్నగూడూరులోని ఎస్సీ కాలనీకి చెందిన అంగన్వాడి టీచర్ సహచర 25మంది అంగన్వాడి టీచర్ల సంతకాలను ఫోర్జరీ చేసిందని పలువురు అంగన్వాడి టీచర్లు మరిపెడ సిడిపివోకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నగూడూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌పై తప్పుడు ఆరోపణలు చేసిందని ఆ ఆరోపణలకు తమకు ఎలాంటి సంబందం లేదన్నారు. సూపర్‌వైజర్‌పై కుల వివక్షతో కించపరిచి ఆమెను ఇబ్బంది పెడుతున్నట్లు సీడిపివోకు వివరించామని తెలిపారు. ఫోర్జరీ సంతకాలు చేసిన అంగన్వాడీ టీచర్‌పై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షుడిగా నిమ్మల యాకన్న గౌడ్

తొర్రూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా నిమ్మల యాకన్న గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నూతన ఎలక్ట్రీషియన్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గట్టు కమలాకర్, నూతన అధ్యక్షుడిగా నిమ్మల యాకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి పాదూరి రామ్ రెడ్డి, కోశాధికారి వల్లపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల నరసింహ, మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నిమ్మల యాకన్న గౌడు మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్ట్రీషియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం....

తొర్రూరు సెప్టెంబర్ 11 ప్రభాతవా

ల్తయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, సేవా తరుణి క్లబ్ నుంచి మల్టిపుల్ లో అవార్డు పొందిన



పి జెడ్ సి లయన్ రేవూరి శ్రీదేవి, డిస్టిక్ గ్యాట్ లీడర్ లయన్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, తొర్రూర్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చిదిరాల నవీన్, డిస్టిక్ 320 నుండి నేషనల్ శ్రీ శక్తి ఉమెన్ ఎంపవర్మెంట్ కు సెలెక్ట్ అయిన లయన్ డాక్టర్ వేలూరు శారద, డాక్టర్ ఎస్. నాగవాణి,రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సేవా తరుణ్ సభ్యులు లయన్ అరుణ, లయన్ సబిత, లయన్ అనుపమ రెడ్డి లను సన్మాన పత్రం,షీల్డ్ అందజేసి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీ ్మ నరసింహారావు లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు.సేవా తరుణి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మహంకాళి బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, లయన్ వెంకట్ రెడ్డి, లయన్ శారద, లయన్ నాగమణి, లయన్ రేవూరి వెంకన్న, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ దామెర సతీష్, లయన్ నవీన్, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ రేణుక రెడ్డి, సేవా తరుణి బృందం తదితరులు పాల్గొన్నారు.

## సమాజ పురోగతి సైన్స్ తోనే సాధ్యం....

తొర్రూరు సెప్టెంబర్ 11 ప్రభాతవా

స్తమాజ సమగ్ర పురోగతి సైన్స్ తోనే ముడిపడి ఉందని, విజ్ఞాన శాస్త్రంపై మరింత అవగాహన పెంచుకునేందుకు శ్రద్ధతో కృషి చేయాలని మాటేడు పాఠశాల రిటైర్డ్ హెచ్ఎం,రిటైర్డ్ ఎంఈఓ పాకనాటి ఇందుమతిలక్ష్మారెడ్డి, తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య లు పేర్కొన్నారు. మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామానికి చెందిన ఎన్నారై ఆలకుంట్ల సుధాకర్ సహకారంతో జీవ భౌతిక రసాయన శాస్త్ర ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ సుధాకర్ మాతృమూర్తి ఆలకుంట్ల సత్తెమ్మ జ్ఞాపకార్థం రూ.60 వేల విలువచేసే సైన్స్ పరికరాలను పాఠశాలకు దాత తండ్రి ఆలకుంట్ల ఎల్లయ్య చేతుల మీదుగా ప్రయోగశాల పరికరాలు పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, విద్యార్థి దశనుంచి సైన్స్, పరిశోధనలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. పాఠశాలలో ప్రయోగశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థి, ఎన్నారై సుధాకర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి, పిఎసిఎస్ డైరెక్టర్ కె. జనార్దన్ రాజు, పాఠశాల హెచ్ఎం ప్రభాకర్,రిటైర్డ్ హెచ్ఎంలు నరసింహారెడ్డి,భాస్కరాచారి, దాత తండ్రి ఆలకుంట్ల సుధాకర్, స్థానికులు లేగల వెంకటరెడ్డి,పినాకపాణి, శివరాత్రి జ్యోతి, ఏఏపిసి చైర్మన్ దుర్గమ్మ, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్ల గౌడ్, సంజయ్, రాజు, శోభ, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్ పో ను విజయవంతం చేయాలి....

తొర్రూరు సెప్టెంబర్ 11 ప్రభాతవా

ఈనెల 19,20,21న హైదరాబాద్ నర్సింగి ఓం కన్వెన్షన్ లో జరిగే ఫోటో ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు మండల ఫోటో , వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు కరుణాకర్



పిలుపునిచ్చారు.గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అసోసియేషన్ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవడానికి ఈ ఎక్స్ పో ఫోటోగ్రాఫర్లకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల రవికుమార్, కోశాధికారి పస్తం సాయికిరణ్, మాజీ అధ్యక్షులు సాధు సుమన్, ఉపాధ్యక్షులు కల్లూరి శ్యామ్ కుమార్,గాదగాని పవన్ కుమార్, సంయుక్త కార్యదర్శి గండి సిద్దు, గాజుల రాజు, సభ్యులు ఇటికల రమేష్, సత్యనారాయణ, మచ్చ నాగరాజు, కస్తూరి సతీష్, పస్తం శ్రీకాంత్, గుగ్గిళ్ళ ఆనంద్, సాయి, కడెం సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు చాలినంత యూరియా

### జిల్లా ఎస్పీ సుధీర్ ర్నా నాధ్ కేకన్

నరసింహుల పేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రతి రైతుకు అవసరానికి సరిపడినంత యూరియా అందించేందుకు కృషి చేస్తామని యూరియా పై రైతులు ఎలాంటి ఆందోళన చందనవసరం లేదని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక న్ అన్నారు గురువారం మండలంలోని నర్సింహులపేట పెద్దనాగారం రైతు వేదిక కార్యాలయంలో యూరియా క్యూ లైన్ వద్దకు నేరుగా వెళ్లి రైతులతో మాట్లాడి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని రైతుల వ్యవసాయ అవసరాల యూరియా నిమిత్తం జిల్లా అధికార యంత్రాంగం అంతా రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా క్లస్టర్ గా వాదిగా ప్రతిరోజు యూరియా అందించడం జరుగుతుందని రైతులు పరస్పర సహకారంతో సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియాను అందించేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ ఎస్సై సురేష్ ఏ ఈ ఓ లు మోనిక కళ్యాణి పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ సంస్థకు అప్పగించరాదు

నరసింహుల పేట సెప్టెంబర్11 ప్రభాతవా

భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం ద్వారా వందలాది కోట్లు నిధులు పక్కదారి పడుతున్నాయని దానిని తక్షణం విరమించుకొని బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందజేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు



డిమాండ్ చేశారు. గురువారం నరసింహుల పేట మండల కేంద్రంలో యూనియన్ జిల్లా నాలుగవ మహాసభలు కొండ ఉప్పలయ్య గారే కోటేశ్వరరావు ఎండి ఉస్మాన్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటాం రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సెస్ ద్వారా వసులైన సుమారు 6000 కోట్ల రూపాయల నిధులను ప్రైవేటు సంస్థ అయిన "ట్రియల్ బ్లేజర్" అనే కంపెనీకి అప్పగించారని తెలిపారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వలన కార్మికుల నిధులు దారి మల్లుతున్నాయని ఆయన అన్నారు. అలా అప్పగించిన రెండు రోజుల్లోనే సుమారు 346 కోట్ల నిధులను ఆ ప్రైవేట్ సంస్థకు మళ్ళించారని ఇది సబబు కాదని అన్నారు. తక్షణం ఆ నిధులను వెనుక్కి తీసుకొని రావాలని కోరారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి వెంటనే మానుకొని ప్రభుత్వమే వాటి నిర్వహించాలని డిమాండ్ చేశారు. దానిని విరమించుకోకపోతే రాబోయే కాలంలో భవనిర్మాణ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మోలిక సదుపాయాలు కల్పించా

## లెర్నింగ్ సామాగ్రిని కుట్టుమిషన్లను ప్రారంభించిన ఎంఈఓ

ఇనుగుర్తి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వృత్తి విద్యను అందించడం లక్ష ్యంగా పాఠశాల విద్యా వ్యవస్థలో క్రాఫ్ట్ ఇన్స్పెక్టర్లను ప్రభుత్వం నియమించడం హర్షణీయమని ఎంఈఓ రూపా రాణి అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ సారధ్యంలో లెర్నెట్ స్కిల్ లిమిటెడ్ సహకారంతో క్రాఫ్ట్ రూమ్స్ అవసరమైన లెర్నింగ్ బోధనా సామాగ్రిని కుట్టు మిషన్లను క్రాఫ్ట్ రూమ్ ను ఎం ఎన్ ఓ చంద్రశేఖర్ తో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వృత్తి విద్యా ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా అందిపుచ్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు అనంతరం క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్ పార్నంది సుదర్శన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా త్వరగా చూపిన స్టేట్ ఒకేషనల్ కోఆర్డినేటర్ జంగాల మనోహర్ కు, ప్రారంభోత్సవానికి విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిని రూపా రాణి, ఎంఎన్ఓ చంద్రశేఖర్, పాఠశాల బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు



# గూడూరులో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## వైద్య, విద్యా సంస్థల తనిఖీ

## యూరియా పంపిణి పరిశీలిన

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ గురువారం గూడూరులో ఆకస్మిక పర్యటన జరిపారు. స్థానిక సిహెచ్‌సిని, ప్రాథమిక పాఠశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులం సందర్శించారు. అదేవిధంగా యూరియా పంపిణి ప్రక్రియ కొనసాగుతున్న స్థానిక పిఏసిఎస్ కార్యాలయం, రైతువేదిక భవనాలను కూడా సందిర్శించి పరిశీలించారు. సిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ఓపి, ఇన్‌పేషంట్ విభాగాలను తనిఖీ చేసారు. వైద్యం కొరకు వచ్చే వారికి మందులు సరిపడ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పేషంట్లతో



మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి వంటగదులను, విద్యార్థుల వసతి గదులను పరిశీలించారు. గురుకులం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పిఏసిఎస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న యూరియా బస్తాల పంపిణీని



పరిశీలించారు. గిడ్డంగిలో ఉన్న యూరియా నిల్వల గురించి తెలుసు కున్నారు. అక్కడి నుండి యూరియా బస్తాల కొరకు కూపన్లు జారీ చేస్తున్న రైతువేదిక భవనాన్ని సందర్శించారు. యూరియా పంపిణిలో రైతులకు ఎలా ంటి ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని కోరారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవాని, ఎఓ అబ్దుల్‌మాలిక్, సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

# దసరా వేడుకల నిర్వహణకు సహకరించాలి

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

గూడూరులో ఈ సంవత్సరం బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయసహకారాలు అందించాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. స్థానిక అరవింద విద్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఊర్సు ఉత్సవాల తర్వాత గూడూరులో జరిగే దసరా ఉత్సవాలకే పేరు వచ్చే విధంగా గత 24 సంవత్సరాలుగా ఒక ప్రణాళికా బద్ధంగా, దాతల సహకారంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ సారి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న క్రమంలో రజితోత్సవ స్థాయిలో దసరా వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకతో పాటు దసరా సందర్భంగా రావణాసురవధ కార్యక్రమాల నిర్వహణకై అవసరమైన ఏర్పాట్ల కొరకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇందుకొరకు దశకంఠుడి భారీ కటౌట్ తయారి పనులకు కూడా శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. మీడియాతో పాటు అందరి సహకారం అందించి ఉత్సవాలు దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు ప్రతియేటా శ్రమిస్తున్న శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు ఎన్ మహిపాల్, మెరెడ్డి సురేందర్, నరేష్‌శాస్త్రి పాల్గొన్నారు.



# అయోధ్యాపురంలో విద్యుత్‌శాఖ పొలంబాట

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి రైతులకు అవగాహన కలిగించారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పొలాల వద్ద స్టార్టర్లకు, మోటార్లకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, వర్షాలకు ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడితే వాటిని ముట్టుకోకుండా వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇళ్లల్లో ఇనుప తీగలపై బట్టలు ఆరవేసుకోవద్దని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించిన సమయంలో సమాచారం అందించేందుకు 1912 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. పొలంబాట కార్యక్రమంలో ఎడిఇ కవిత, ఎఇ మెట్టురాం, ఎల్ఐ రామనర్సయ్య, ఎఎల్ఎంలు రాకేష్, రాంచందర్ పాల్గొన్నారు.



# అటవీశాఖ అమరులకు నివాళులు

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

గూడూరు అటవీశాఖ వన్యప్రాణి విభాగం డివిజన్ కార్యాలయంలో గురువారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన అటవీశాఖ అధికారులు, ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అటవీశాఖ అమరుల స్ఫూర్తితో అంకితభావంతో విధులు నిర్వహించాలని, అటవీ సంపదను కాపాడుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎసిఎఫ్(ఎఫ్‌డిఓ) చంద్రశేఖర్‌రావు, ఎఫ్ఆర్ఓ సురేష్, డిఆర్ఓలు శ్రీనివాసన్, మాధవి, బుజ్జిబాబులతో పాటు ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ మీట్

*కొత్తగూడ, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త*

విద్యార్థుల ప్రతిభ వెలికితీసే దిశ గా ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్ర స్థాయి క్రీడలు నిలుస్తున్నాయని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ సీతాలక్ష్మి ్ర అన్నారు. మండలంలోని పోగులపల్లిలో రాష్ట్రవ్యాప్తంగా 23





ఎకలవ్య పాఠశాలల విద్యార్థులతో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి, విద్యా ప్రోత్సాహానికి, ప్రతిభ వికాసానికి ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉండాలి విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని, విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సరైన మార్గంలో దింపేందుకు గిరిజన శాఖ కృషి చేస్తోందని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థులు అంకితభావంతో పాల్గొనాలని ఆమె సూచించారు. కార్యక్రమం లో అడిషనల్ సెక్రటరీ మాదవి దేవి, ఓ ఎస్ డి శ్రీనివాస్, రామారావు, గంగాధర్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్య నాయక్,ఆర్ సి ఓ రత్న కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ సింగ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కల ప్లాంటింగ్

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*



గూడూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఔషద మొక్కలు నాటే కార్య క్రమం నిర్వహించారు. హైదరా బాద్‌కు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ సంస్థ వారు ఈ పాఠశాలకు ఔషధ మొ క్కలు, కుండీలు పంపిణి చే యగా గురువారం ఆ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎం స్వరూప, సిఆర్‌పి శోభన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

*గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచలో నిర్వహిస్తున్న గిరిజన బాలుర గురుకుల కళాశాలలో ఎంపిసి, బిపిసి విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు ఈనెల 12న స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. తమ కళాశాలలో ఎంపిసిలో 6, బిపిసిలో 17 సీట్లు ఖాళీ ఉన్నాయని, అర్హులైన గిరిజన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులతో ఈనెల 12న అడ్మిషన్లకు హాజరు కావచ్చని, ఈ ప్రక్రియ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యాత్రాదానం - బస్సును బహుమతిగా ఇవ్వండీ

**- టీఎస్ఆర్టీసీ రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ పథకం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

అదనపు ఆదాయాన్ని గడించేందుకు తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీఎస్ఆర్టీసీ) టూర్ ప్యాకేజీల కొరకు “యాత్రా దానం – బస్సును బహుమతిగా ఇవ్వండి” ఒక ప్రత్యేక కార్యాచరణ పథకం రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 2025జూన్, 27వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అంతటా “టూర్ ప్యాకేజి” అనే కొత్త పథకాన్ని ప్రారంభించి అరుణాచలం, శ్రీశైలం, యాదగిరిగుట్ట/స్వర్ణగిరి, వరంగల్, కాళేశ్వరం. అనంతగిరి, కొమురవెల్లి. ద్వారక తిరుమల/అన్నవరం, వేములవాడ మొదలైన ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు అన్ని డిపోల నుండి ప్రతీవారం టూర్ ప్యాకేజీలు చేపట్టి



క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయన్నారు. టూర్ ప్యాకేజీలను మెరుగుపరచడానికి దోహదపడే, “యాత్రా దానం – బస్సు ప్రయాణాన్ని బహుమతిగా ఇవ్వండి” అనే కొత్త పథకాన్ని సంస్థ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిలో సొంత కుటుంబసభ్యులు, బంధువులు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, కుటుంబాలు లేదా వ్యక్తుల స్పాన్సర్‌షిప్‌తో అర్హులైన సంఘాలకు బస్సు ప్రయాణం ఏర్పాటు చేయబడుతుందన్నారు. ఈ పర్యటనలతో తీర్థయాత్రలు, విహారయాత్రలు లేదా ప్రత్యేక వినోద ప్రయోజనాలకోసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ప్రియమైనవారి స్మారక దినాలు లేదా ఇతర వ్యక్తిగతంగా ముఖ్యమైన సంఘటనల వేడుకలు లేదా జ్ఞాపకార్థం కొరకు అంకితం చేయవచ్చునన్నారు. “యాత్రా దానం గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్ స్కీమ్” అనేది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన ఒక వినూత్న ప్రజా సంక్షేమ కార్యక్రమం అని, ఇది వ్యక్తులు, కుటుంబాలు, కార్పొరేట్ సంస్థలు, సంస్థలు, ఎన్ఆర్ఐలు, సంఘాలు, ఉమ్మడి కుటుంబాలు, ఎన్‌జీఓలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు లేదా ఏదైనా ఇతర చెల్లుబాటు అయ్యే చట్టబద్ధమైన సంస్థలు, ధార్మిక సంస్థలకు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, విభిన్న వైకల్యం ఉన్న సమూహాలు, ఇతర అర్హత కలిగిన సంఘాలు, వారి స్వంత బంధువులకు రవాణా సేవలను స్పాన్సర్ చేయడానికి అనుమతిస్తుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.స్వాతి, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) డి.హుస్సేన్, ఆఫీస్ సూపరింటెండెంట్, వై.యాదమణి రావు తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహదేవపూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్‌ను ఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్‌కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాకు లింకులు

**లబోదిబోమంటున్న రైతన్నలు**

**అడ్రస్ లేని వ్యవసాయ శాఖ అధికారులు**

**అధికారుల ఆదేశాలు బేఖాతరు**

**ఇష్టారాజ్యంగా ఎరువుల విక్రయాలు**

**యూరియా బ్లాక్ చేసి, అధిక ధరలకు విక్రయాలు**

చిట్యాల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:



రైతన్నలను అదును చూసి దెబ్బ కొడుతున్న ఫర్టిలైజర్ షాపు ల యజమానులు. ఇదేంటని ప్రశ్నిస్తే యూరియా బంద్. ఫర్టిలైజర్ షాపు యజమానుల అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులు అడ్రస్ లేకుండా పోయారని రైతులు మండిపడుతున్నారు. యూరియాను బ్లాక్ చేసి అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 15 ఎరువుల షాపుల్లో యూరియా విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యూరియా కోసం రైతులు అదను పోతుందని పట్టేదారు పాసుపుస్తకాలను పట్టుకొని విక్రయ కేంద్రాల వద్ద బారులు తీస్తున్న నేపథ్యంలో ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతుల పంట పొలాల అదను ఆసరాగా చేసుకొని యూరియా బస్తాలకు ఇతర పురుగు మందులను లింకు పెట్టి విక్రయించడం పరిపాటిగా మారిందనీ రైతాంగం వాపోతున్నారు. దీనిని నివారించాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమై చోద్యం చూస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఓ డితల గ్రామానికి చెందిన సుద్దాల ఆగయ్య ఫర్టిలైజర్ షాపులో గురువారం యూరియాను వికరించారు. యూరియా బస్తాకు రూ 266 ధర ఉండగా రూ600 విలువచేసే నానో డిఏపిని లింకు పెట్టి విక్రయించిన బిల్లు భావు సింగ్ పల్లి గ్రామంలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. రూ 26 6 వరకు విక్రయించాల్సిన యూరియా బస్తాను మొదటి పేజీలో బిల్లు సక్రమంగా రాస్తూ బ్యాక్ పేజీలో రూ 300 లాగుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎరువులకు పురుగుమందులను విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లాస్థాయి అధికారులు గతంలో హెచ్చరించినప్పటికీ అది ఆచరణలో అమలు కావడం లేదని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాను డీఏపీ లిక్కర్ తో పాటు , 20 20 లిక్విడ్, పొటాష్ లిక్విడ్, బయో గుళికలను లింకు పెట్టి విక్రయిస్తూ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఫర్టిలైజర్, పెర్టీ సైడ్స్ యజమానులు నిలువెల్లా దోపిడీ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, షాపులను తనిఖీ చేపట్టి లింకుల వ్యవస్థను రూపుమాపాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అన్న చందంగా తమ పరిస్థితి గోచరిస్తుందని రైతాంగం వాపోతున్నారు.

## కేయూలో అంగరంగ వైభవంగా తీజ్‌ఉత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో గిరిజన విద్యార్థిని విద్యార్థులు గత తొమ్మిది రోజులుగా బంజారాల ఆరాధ్య దైవం మేరమయాడి సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో వారి కుల పండుగ అయిన బంజారా తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, యూనివర్సిటీ ప్రొఫెసర్స్ ఆచార్య



సురేష్‌లాల్, ఆచార్య హనుమంతు, డాక్టర్ రమేష్ పాల్గొని తీజ్ ఉత్సవాలను ఘనంగా ముగించారు. ముఖ్య అతిథులకు తిరుపతి నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో యూనివర్సిటీ గిరిజన విద్యార్థి నాయకులు డాక్టర్ రాజు నాయక్, డాక్టర్ ఉషన్ నాయక్, డాక్టర్ స్వామి నాయక్, వినోద్ లోక్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్ హాజరయ్యారు. ఈ నవరాత్రి తీజ్ ఉత్సవాలకు యూనివర్సిటీ గిరిజన విద్యార్థులు ధరావత్ సూర్య, యాదగిరి, సురేష్, సందీప్, ఎలందర్, ఆలోజీ, సునీల్, చరణ్ బాలాజీ, ప్రసాద్, రాంబాబు, నవ్య, స్నేహ, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో మళ్లీ పులి



**ములుగు పరిసర గ్రామాల్లో సంచరిస్తున్న పెద్దపులి**

**బెంబేలెత్తుతున్న ఆయా గ్రామాల ప్రజలు**

**ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణలోనే పెద్దపులి**

**ట్రాప్ కెమెరాలు సిబ్బందితో పర్యవేక్షణ**

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**ములుగు డిఎఫ్ రాహుల్ కిషన్ జాదవ్**

**ములుగు రేంజర్ డోలి శంకర్**

ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :

ములుగు జిల్లా పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రజలు గుర్తిస్తున్నారు. జిల్లాలో పెద్దపులి మళ్లీ సెంచరిస్తూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. గత కొన్ని రోజులుగా పులి సంచారం పలు గ్రామాల్లో కనిపించడంతో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి సంచరించిన గ్రామ శివారు అటవీ ప్రాంతాలలో ట్రాప్ కెమెరాలు పెట్టి అధికారులు పర్యవేక్షి స్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు సూచిస్తున్నారు. బుధవారం పత్తిపల్లి గ్రామ శివారు పొలాల్లో పులిపాద ముద్రలు గుర్తించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ములుగు రేంజర్ డోలి శంకర్ పులి పాదముద్రలను పరిశీలించి పత్తిపల్లి చిన్న గుంటూరు పల్లి పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు ధ్రువీకరించారు. ప్రజలు పులికి హాని తలపెట్ట వద్దని ఎలాంటి కదలికలు గమనించిన వెంటనే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఇప్పటికే పులి పాకాల రిజర్వ్ ఫారెస్ట్ నుండి పత్తిపల్లి ఎదల చెరువు, బుగ్గ చెరువు దాక తిరుగుతూ కనిపించిందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. తర్వాత రోజుల్లో పులిగుండం, జాకారం, సింగర కుంట పల్లె దామర చెరువు మీదుగా నర్సాపూర్ పొలాలకు చేరిందాన్ని పాదముద్రల ఆధారంగా అంచనా వేశారు. దీంతో రేంజర్ డోలి శంకర్ ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంప్ సిబ్బందితో సుమారు 20 మంది ప్రత్యేక బృందంగా ఏర్పాటై పులి కదలికపై నిఘా పెట్టారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్ప చెరువు మీదుగా వానగుట్టకు చేరినట్లు అధికారులు గుర్తించారు. అక్కడ పులి గాండ్రింపులు వినిపించడంతో పశువులు భయంతో గ్రామాల వైపు పరుగులు పెట్టినట్లు పశువుల కాపర్లు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పులి కదలికలను ట్రాప్ కెమెరాలు మానవ వనరుల ద్వారా నిఘా లో ఉంచామని అధికారులు వెల్లడించారు. పులి రక్షణతో పాటు ప్రజల భద్రత చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. పులి సహజ వాతావరణంలోనే సంచరిస్తుందని, దానికి ఎటువంటి హాని జరగకుండా చూడటం తమ బాధ్యత అని రేంజర్ శంకర్ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా కదలిక గమనించిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రత్యేక బృందంగా ఏర్పడి పులి సంచారని గమనిస్తున్నామని ఆయన తెలిపారు. ములుగులో పెద్దపులి ప్రవేశించినప్పటినుండి టీం ఏర్పాటు చేసి పులిని అనుసరిస్తున్నామని ట్రాప్ కెమెరాలతో పాదముద్రల ఆధారంగా పులి సంచరించే ప్రదేశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పులి భద్రతకు ప్రాధాన్యమిస్తూ స్థానికులు పశువులు, పశువుల కాపరులకు ఆయా గ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ స్పష్టం చేశారు.